PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

శుక్రవారం 27-03-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 203 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

# ఆయిల్ సంక్షోభంలో భారత్ !

"మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం నేపథ్యంలో భారత్‌లో కరోనాలాంటి దుర్భర పరిస్తితులు రాబోతున్నాయని ప్రధాని మోడీ చేసిన హెచ్చరిక మనం అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితిని సూచిస్తోంది. ఎందుకంటే గల్ఫ్ ఆయిల్ దక్కితే తప్ప ఇక్కడ బండి నడవని పరిస్థితులు ఉన్నాయి."





దేశీయంగా మనం గ్యాస్ ఉత్పత్తి చేస్తున్నా... సోలార్ విద్యుత్ పొందుతున్నా మనమింకా స్వయం సమృద్ధి సాధించలేక పోయాం. ఇప్పుడిప్పుడే సోలార్ రంగంలో గణనీయమైన ప్రగతి సాధిస్తున్నాం. అయితే ఆయిల్‌కు ప్రత్నమ్నాయంగా మనం ఎదగడం లేదు. నేచరల్ గ్యాస్ లభ్యత అంతంత మాత్రంగానే ఉంది. చమురు వినియోగంలో రవాణా రంగానిది ప్రథమ స్థానం. రవాణా కార్యకలాపాలలో సహజవాయువు వినియోగం ఆశించిన విధంగా పెరగలేదు. రైల్వేస్‌లో సైతం డీజిల్ వినియోగం ఎక్కువే అయినా 90శాతానికి పైగా రైల్వే లైన్లు విద్యుదీకరణ కావడంతో ఆ చమురు వినియోగం 62శాతానికి తగ్గింది. విద్యుదుత్పాదనలో సహజవాయువుకు ప్రాధాన్యం అంతకంతకూ పెరిగిపోతోంది. వ్యవసాయ రంగంలో సన్నకారు రైతుల సాగు బావులకు విద్యుత్ పంపు సెట్లు అందించడం ద్వారా గ్రామీణ విద్యుత్ సరఫరాకు ఊతమివ్వడం డీజిల్ వినియోగాన్ని తగ్గించడంలో భాగమే. అనేక రాష్ట్రాల్లో వ్యవసాయ పంపుసెట్లు ఇప్పటికీ డీజిల్‌పై ఆధారపడి ఉండగా ఎరువుల కర్మాగారాలు గ్యాస్ ఆధారితంగా ఉన్నాయి. ఎరువుల ఉత్పత్తికి అవసరమైన రసాయనాలు సైతం గల్ఫ్ దేశాల నుంచే దిగుమతి అవుతున్నాయన్న విషయం విస్మరించలేనిది. ఇరాన్‌తో యుద్ధం ఇప్పట్లో ముగుస్తుందా అన్నది కూడా సందేహంగానే ఉంది. ట్రంప్ మూర్ఖత్వంపైనే యుద్ధం ముగింపు ఆధారపడి ఉంది. వెనిజులాను చెరపట్టినట్లుగా ఇరాన్‌ను చెరపట్టవచ్చున్న ట్రంప్ ఎత్తుగడలు ఫలించలేదు. ట్రంప్ అంచనాలు తలికిందులు అయ్యాయి. ఇరాన్ ధీటుగా స్పందిస్తోంది. వెంటనే ముగిసినా దాని తాలూకు నష్టాలు భరించి ముందుకు వెళ్లడానికి కనీసం ఓ ఐదారు నెలలు పడుతుంది. ఈ దశలో ఆయిల్ వాడకాలు తగ్గించుకోవడం మంచిది. దేశీయ ఉత్పత్తులను మాత్రమే వాడాలన్న నిబంధన రావాలి. పేజి 2లో ▶

# ఆపరేషన్ 'ఊర్జా సురక్షా'..

## చమురు నౌకలకు మన నేవీ భద్రత ఇలా..!



పశ్చిమాసియా యుద్ధ మేఘాలను దాటి కొన్ని చమురు, గ్యాస్ నౌకలు ఒక్కొక్కటిగా భారత్‌కు చేరుకుంటున్నాయి. దేశీయ ఇంధన ప్రయోజనాలను కాపాడటంలో భాగంగా ఈ నౌకల భద్రత కోసం భారత నేవీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. 'ఆపరేషన్ ఊర్జా సురక్షా'ను ప్రారంభించి.. చమురు/ఎల్పీజీ నౌకలను సురక్షితంగా హర్మూజ్‌ను దాటిస్తోంది. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను కొన్ని ఆంగ్ల పత్రికలు ప్రచురించాయి. పేజి 2లో ▶

# ట్యాంకర్లు సకాలంలో రాకపోవడంతోనే నో స్టాక్ బోర్డులు: మంత్రి ఉత్తమ్



- రాష్ట్రంలో రాబోయే 2 నెలలకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు.
- ట్యాంకర్లు సకాలంలో బంకులకు చేరుకోకపోవడం మరియు వదంతుల వల్ల ప్రజలు ఒక్కసారిగా ఎగబడటమే దీనికి ప్రధాన కారణం.
- గృహ అవసరాలకు, హాస్టళ్లకు, ఆసుపత్రులకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేదని, దీనిపై నిరంతర పర్యవేక్షణ జరుగుతోందని తెలిపారు.

2లో



# ధూళిపాళ్ల కుమార్తె వివాహానికి హాజరైన సీఎంలు చంద్రబాబు, రేవంత్



గుంటూరు (కలెక్టరేట్): గుంటూరు జిల్లా పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర చిన్న కుమార్తె వివాహానికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. గుంటూరులోని శ్రీకన్వెన్షన్‌లో నాగసాయి వైదీప్తి- కెవిన్ రామ్ వివాహం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎంలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అనిత, సంధ్యారాణి, సవిత, పలువురు ఎమ్మెల్యేలు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పునరావాస కుటుంబాలకు

# రూ.15 లక్షల చెక్కులు





హైదరాబాద్: అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజన కుటుంబాల పునరావాస ప్రక్రియకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పునరావాస ప్రాంతాలకు వెళ్లేందుకు అంగీకరించిన 14 కుటుంబాలకు అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రూ.15 లక్షల చొప్పున చెక్కులు పంపిణీ చేశారు. మొదటి దశలో సార్లపల్లి, కుడిచింతలబైలు, తాటిగుండాలపెంట, కొల్లంపెంట గ్రామాలకు చెందిన 417 కుటుంబాలకు పునరావాసం కల్పించనున్నారు.

గిరిజనులకు రెండు విధాలుగా ప్రభుత్వం పునరావాసం చేపడుతోంది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలోని 160 కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున నగదు పరిహారం ఇస్తున్నారు. మరో 257 కుటుంబాలకు నాగర్‌కర్నూలు జిల్లా బచారం వద్ద గృహ వసతితో పాటు.. 5 ఎకరాల వ్యవసాయ భూమి ఇస్తున్నట్లు అటవీ శాఖ తెలిపింది. నాలుగు గ్రామాలకు చెందిన కుటుంబాలకు రూ.62.55 కోట్లు కేటాయించారు. నగదు పరిహారం కోసం రూ.24 కోట్లు... గృహ వసతి కోసం రూ.38.55 కోట్లు ఖర్చు చేయనున్నారు. పేజి 2లో ▶

- నగదు పరిహారం: 160 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 15 లక్షల చొప్పున నేరుగా నగదు పంపిణీ.
- భూమి మరియు వసతి: 257 కుటుంబాలకు నాగర్‌కర్నూలు జిల్లా బచారం వద్ద నివాసంతో పాటు 5 ఎకరాల వ్యవసాయ భూమి కేటాయింపు.
- నగదు పరిహారం కోసం: రూ. 24 కోట్లు.
- గృహ వసతి & మౌలిక సదుపాయాల కోసం: రూ. 38.55 కోట్లు.

# లోకేశ్‌కు మంచి పేరు రావడం చూసి జగన్ రగిలిపోతున్నారు: మంత్రి అనగాని



అమరావతి: ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ ప్లాంట్.. ఉత్తరాంధ్రను ఇండస్ట్రియల్ హబ్‌గా మార్చనుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ (రాఖుప్రుఖఅఐ రాఘుౌరాతీఖుయిఖుస) అన్నారు. స్టీల్ ప్లాంట్ వచ్చేందుకు మంత్రి నారా లోకేశ్ చేసిన కృషే ప్రధాన కారణమని చెప్పారు. రాష్ట్రానికి వచ్చే పరిశ్రమల క్రెడిట్ తనదేనని జగన్ అంటున్నారని మండిపడ్డారు. మొన్న గూగుల్ డేటా సెంటర్, నేడు మిత్తల్ స్టీల్ ప్లాంట్‌పై తనకు అలవాటైన అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. లోకేశ్‌కు మంచి పేరు రావడం చూసి రగిలిపోతున్నారని చెప్పారు. యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా లోకేశ్ స్టీల్ ప్లాంట్ తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు లక్షన్నర మందికి ఉపాధి లభించనుందన్నారు. 2లో..

# ఎల్పీజీ నుంచి పీఎన్‌జీ వైపు మళ్లిస్తాం: మంత్రి నాదెండ్ల

- పట్టణ ప్రాంతాల్లో వినియోగదారులను సిలిండర్ల నుండి పైప్డ్ నేచురల్ గ్యాస్ వైపు మళ్లించేలా కొత్త పాలసీని తీసుకురాబోతున్నారు.
- బ్లాక్ మార్కెట్‌పై ఉక్కుపాదం: సిలిండర్ల అక్రమ విక్రయాలపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటివరకు 800 కేసులు నమోదు చేసి, 3,540 సిలిండర్లను సీజ్ చేశారు.



# అరటి రైతులను ఆదుకోవాలి: వైఎస్ షర్మిలా రెడ్డి

- బనానా ప్రాసెసింగ్ యూనిట్ కేవలం ఎన్నికల స్టంట్
- వైసీపీ నేతల తీరుపై ధ్వజమెత్తిన ఏపీసీసీ చీఫ్
- రైతుల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తా
- ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్ ఎందుకు నిద్రపోయారు
- ధర స్థిరీకరణ నిధితో కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి



# సిద్దిపేటలో రేవంత్‌రెడ్డే పోటీ చేయాలి..



# సంపాదకీయం

## భారత్ వ్యూహాత్మక స్వతంత్రత ఏమైనట్టు?!

పశ్చిమాసియాలో ప్రజ్వరిల్లుతోన్న యుద్ధం వల్ల, కరోనా సమయంలో తలెత్తిన సంక్షోభం లాంటిదే ఇప్పుడు దేశంలో నెలకొని ఉన్నదని, అందరూ కలిసికట్టుగా ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పార్లమెంటు ఉభయ సభల్లో ప్రకటించారు. ప్రస్తుతానికి గ్యాస్, చమురు కొరత లేదంటూనే, పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని ఆయన అనడం గమనార్హం. భారత్‌కే కాదు ప్రపంచానికే ఇంధన సంక్షోభం తలెత్తిందని ఆయన ప్రకటించారు. నిజానికి వంట గ్యాస్ విషయంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం ఇప్పటికే ప్రారంభమైందని ఆయనకు తెలియని విషయం కాదు. ఒక్కసారిగా దేశంలో ఇండక్షన్ స్టవ్‌లకు డిమాండ్ పెరగడంతో వాటి ధరలూ పెరిగాయి. ఆ స్టవ్‌లు కొనలేనివారు ఆకలితో పస్తులుండడమో, ఇతరులపై ఆధారపడడమో ఇప్పటికే ప్రారంభమైంది. 'మీ ఇంట్లో సీఎన్‌జీ ఉంది కదా.. నాలుగు రొట్టెలు చేసుకుని వెళతాను..' అని మా పనిమనిషి అడిగింది. బ్లాక్ మార్కెట్‌లో గ్యాస్ సిలిండర్ల అమ్మకం కూడా జరుగుతోంది. 5 కేజీల సిలిండర్లలో గ్యాస్ నింపి ఇచ్చే దుకాణాలు మూతపడ్డాయి. తమకు రావాల్సిన సిలిండర్ల కోసం డీలర్లతో వినియోగదారులు గొడవలు పడుతున్న దృష్టాంతాలు కూడా ఎన్నో. ఇక రోడ్డు ప్రక్కన దుకాణాల్లో టీ, ఆహార పదార్థాల ధరలు కూడా పెరిగిపోయాయి. చాలా పెట్రోలు బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు కనిపిస్తున్నాయి. ప్రజలు పుకార్లను నమ్మి పెట్రోలు బంకుల ముందు బారులు తీరుతున్నారు. ఈ పరిస్థితి భవిష్యత్‌లో ఎలా ఉంటుందో తెలియదు కనుకే ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజల ముందుకు వచ్చారు. కరోనా సమయంలో కొందరు ఆక్సిజన్‌ను బ్లాక్‌లో అమ్మిన అనుభవం ఉన్నందువల్ల.. బ్లాక్ మార్కెటింగ్‌ను సహించబోమని ఆయన హెచ్చరించారు. అయిదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఈ సమస్యలను ప్రజలు విస్మరించబోరని కూడా మోదీకి తెలియనిది కాదు. భారతదేశం దాదాపు 60శాతం ఎల్‌పీజీ దిగుమతి చేసుకుంటోంది. అందులో 90శాతం హోర్ముజ్ జలసంధి ద్వారానే రావాలి. తాజా వార్తల ప్రకారం, ఇప్పటికి అతి కష్టమ్మీద నాలుగు నౌకల్ని రప్పించుకోగలిగాం. గల్ఫ్ నుంచి పెద్ద సంఖ్యలో భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చినట్టు పార్లమెంట్‌లో మోదీ చెప్పారు. వారు చేసే చెల్లింపుల వల్ల ఇక్కడి కుటుంబాలకు చేకూరే ప్రయోజనాలు ఇప్పుడు ఆగిపోయాయి. 'ప్రస్తుతానికి మీకు సమస్యలు ఏర్పడతాయని మాకు తెలుసు. కానీ దీర్ఘకాలంలో ప్రపంచంలో ఏ సమస్యా లేకుండా ఉండేందుకే ఈ యుద్ధం జరుగుతోంద'ని ఇటీవల ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజర్ ఢిల్లీలో చెప్పారు. ప్రపంచంలో అన్ని దేశాల తరఫున వకాల్తా పుచ్చుకుని యుద్ధం జరిపే అధికారం ఇజ్రాయెల్‌కు కానీ, ఆ దేశ గాడ్ ఫాదర్ అమెరికాకు కానీ ఎవరిచ్చారు?

నిజానికి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే పశ్చిమాసియా పరిస్థితిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఒక ప్రకటన చేయాలంటూ ప్రతిపక్షాలు గట్టిగా డిమాండ్ చేశాయి. పార్లమెంట్‌లో ఈ అంశంపై చర్చ జరగాలని పట్టుబట్టడంతో సభ పలుమార్లు వాయిదా పడింది. చర్చ జరపకుండా మోదీ పలాయనం చిత్తగించారని రాహుల్‌గాంధీ తీవ్ర ఆరోపణ చేశారు. చివరకు ప్రధాని మోదీ పార్లమెంట్‌లో ప్రకటన చేసి పరిస్థితిని వివరించారు, కానీ పశ్చిమాసియా పరిస్థితిపై చర్చను ఇంతవరకు నిర్వహించలేదు. తాను ఇజ్రాయెల్, అమెరికా, ఇరాన్‌లతో మాట్లాడుతున్నానని, దౌత్యపరంగానే సమస్యను పరిష్కరించుకోవాలని స్పష్టం చేశానని మోదీ తన ప్రసంగంలో చెప్పారు. కానీ, గతంలో ట్రంప్ తాను భారత్-- పాకిస్థాన్ యుద్ధాన్ని ఆపానని చెప్పుకున్నట్లు ఇప్పుడు మోదీ చెప్పుకునే పరిస్థితిలో లేరు. అమెరికా, ఇజ్రాయెల్‌తో భారతదేశం మోదీ హయాంలో ఎంత గాఢానుబంధాన్ని పెనవేసుకున్నదంటే.. ఆ రెండు దేశాలను విమర్శించే పరిస్థితి లేకుండా పోయింది. ఇది రెంటికీ చెడ్డ రేవడిలా మారే ప్రమాదానికి దారితీస్తోంది. పార్లమెంట్ ఉభయ సభల్లో చేసిన సుదీర్ఘ ప్రసంగంలో అమెరికా, ఇజ్రాయెల్ వైఖరిని మోదీ ఏ మాత్రం విమర్శించకపోవడమే ఇందుకు నిదర్శనం. విశాఖపట్టణం తీరస్థ జలాల్లో భారత్ నిర్వహించిన నౌకా విన్యాసాల్లో పాల్గొని తిరిగి వెళుతున్న ఇరాన్ నౌకను హిందూ మహాసముద్రంలో అమెరికా పేల్చివేసినా భారతదేశం ఖండించలేదు. అదే సమయంలో ఇరాన్‌తో ఉన్న చరిత్రాత్మక సంబంధాన్ని కూడా భారత్ తెంచుకోలేని పరిస్థితిలో ఉన్నది. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్‌తో ఆయన ఇప్పటికి రెండుసార్లు మాట్లాడి, జరిగిన దాడులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఇంధన సరఫరాకు అడ్డంకులు లేకుండా చూడాలని అభ్యర్థించారు.

నిజానికి 2003లో ఇదే విధంగా రసాయన ఆయుధాలు ఉన్నాయన్న నెపంతో ఇరాక్‌పై అమెరికా దాడులు జరిపినప్పుడు, నాడు అధికారంలో ఉన్న అటల్ బిహారీ వాజపేయి ప్రభుత్వం తీవ్రంగా ఖండించడమే కాక పార్లమెంట్‌లో తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టింది. అధికార, ప్రతిపక్షాలు కలిసి ఏకగ్రీవంగా ఆ తీర్మానాన్ని ఆమోదించి అమెరికా వైఖరిని ఖండించేలా వాజపేయి చొరవ తీసుకున్నారు. స్పీకర్ మనోహర్ జోషి స్వయంగా ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ.. అమెరికా సంకీర్ణ దళాలు ఇరాక్‌పై చేసిన దాడులను తీవ్రంగా విమర్శించారు. ఇది చాలా అసాధారణమైన తీర్మానం అని ప్రకటించిన కాంగ్రెస్ నేత జైపాల్‌రెడ్డి అమెరికా ఎంత ప్రమాదకరంగా వ్యవహరిస్తోందో వివరించారు. అమెరికా విషపూరిత కుట్రల పర్యవసానాల పట్ల భారత్ అప్రమత్తంగా ఉండాలని కోరారు. బీజేపీ నేత విజయ్‌కుమార్ మల్హోత్రా, తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నేత ఎర్రన్నాయుడు, సమాజ్‌వాది పార్టీ నేత ములాయంసింగ్ యాదవ్, సీపీఐ(ఎం) నేత సోమనాథ ఛటర్జీతో పాటు అన్ని పార్టీల నేతలు అమెరికా దౌర్జన్యాన్ని ఖండించారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ గొంతును ఎవరూ నొక్కలేరని, ఏ సవాల్‌నైనా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని నాటి విదేశాంగ మంత్రి యశ్వంత్‌సిన్హా ప్రకటించారు.

వాజపేయి ప్రభుత్వ కాలం నాటికీ, మోదీ సర్కార్ హయాం నాటికీ వచ్చిన మార్పులు ఏమిటి? ఇప్పుడెందుకు బీజేపీ, దాని మిత్రపక్షాలు పశ్చిమాసియాలో సంభవిస్తోన్న పరిణామాలపై నిర్దిష్టంగా వ్యాఖ్యానించలేకపోతున్నాయి? వెనెజువెలా, ఇరాన్‌లపై దాడులను ఎందుకు విస్మరించాయి?

ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే అమెరికాతో మన కంటే ఎక్కువగా అంటకాగిన పాకిస్థాన్ ఇప్పుడు ఇరాన్, అమెరికాల మధ్య సంధి కుదిర్చే విషయంలో కీలక పాత్ర పోషించడం. ఆదివారం పాక్ సైనిక దళాల ప్రధానాధికారి ఫీల్డ్ మార్షల్ మునీర్-- అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తోను, పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ సైతం ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్‌తోనూ మాట్లాడారని బ్రిటిష్ వార్తాపత్రిక 'ఫైనాన్షియల్ టైమ్స్' వెల్లడించింది.

## సిద్దిపేటలో రేవంత్‌రెడ్డే పోటీ చేయాలి..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్ చేశారు. సిద్దిపేటలో ఎవరో ఎందుకు.. రేవంత్‌రెడ్డే పోటీ చేయాలని డిమాండ్ చేశారు. పోటీకి ఆయన్ను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు.

"తలకిందులుగా తపస్సు చేసినా.. రేవంత్‌రెడ్డి మళ్లీ సీఎం కారు. ఎప్పుడు గోల్ కొట్టాలో మాకు బాగా తెలుసు. జీవన్‌రెడ్డి బీఆర్‌ఎస్‌లోకి వస్తారో లేదో.. చెప్పడం కంటే చూస్తేనే బాగుంటుంది. నియోజకవర్గాల పునర్విభజనతో మా పార్టీకి మేలు జరుగుతుంది" అని హరీశ్‌రావు అన్నారు.

ఇటీవల సిద్దిపేట జిల్లా నర్మెటలో నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలోనూ కాంగ్రెస్ గెలవాలన్నారు. అక్కడ గెలిచిన వ్యక్తికి మంత్రి పదవి ఇస్తానని చెప్పారు. ఈక్రమంలో తాజాగా హరీశ్‌రావు స్పందిచండం గమనార్హం.

## ఎల్పీజీ నుంచి పీఎన్జీ వైపు మళ్లిస్తాం: మంత్రి నాదెండ్ల

మొదటిపేజీ తరువాయి

అమరావతి: ఏపీలో ఎక్కడా గ్యాస్ కొరత లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులతో కొందరు ముందు జాగ్రత్తగా బుకింగ్‌లు చేస్తున్నారని చెప్పారు. పైప్డ్ గ్యాస్‌పై కొత్త పాలసీ తీసుకువచ్చేలా ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందన్నారు. "వాణిజ్య అవసరాలకు ఇచ్చే గ్యాస్ సరఫరాను కేంద్రం పెంచింది. రెస్టరంట్లు, విద్యాసంస్థలకు సరఫరా పెంచేలా చర్యలు తీసుకుంటున్నాం. పట్టణాల్లో ప్రజలు పైప్డ్ గ్యాస్ కోసం నమోదు చేసుకోవచ్చు. సోలార్, ఇండక్షన్ కుకింగ్ స్టవ్‌లను వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నాం. సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌లో అమ్మకుండా ప్రత్యేక తనిఖీలు చేస్తున్నాం. అక్రమాలపై 800 కేసులు నమోదు చేసి 3,540 సిలిండర్లు సీజ్ చేశాం. బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. కచ్చితంగా వన్ టైమ్ పాస్‌వర్డ్ ద్వారానే గ్యాస్ సరఫరా జరపాలని ఆదేశాలిచ్చాం. అర్హత లేని వారి చేతుల్లోకి సిలిండర్లు వెళ్లకుండా చూసుకునే బాధ్యత మాపై ఉంది. పట్టణాల్లోని ప్రజలు పైప్డ్ గ్యాస్ కోసం నమోదు చేసుకోవచ్చు. పట్టణాల్లోని వినియోగదారులను ఎల్పీజీ నుంచి పీఎన్జీ వైపు మళ్లిస్తాం. రాష్ట్రంలో ఎక్కడా పెట్రోల్, డీజిల్ కొరత లేదు" అని తెలిపారు.

## అరటి రైతులను ఆదుకోవాలి: వైఎస్ షర్మిలా రెడ్డి

మొదటిపేజీ తరువాయి

వైసీపీ జోలికి వెళ్లాల్సిన అవసరం తనకు లేదని, అయితే తన జోలికి వస్తే అఫెన్సివ్ గేమ్ ఆడగలనని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి హెచ్చరించారు. కడపలో బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ తన లక్ష్యం జగన్ మోహన్ రెడ్డి కాదని, కేవలం అరటి రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నానని స్పష్టం చేశారు. పులివెందులలో ఎన్నికల కోడ్ రావడానికి నెల ముందే బనానా ప్రాసెసింగ్ యూనిట్‌ను హడావిడిగా ప్రారంభించారని విమర్శించారు. అప్పట్లో ప్లాంట్‌లో బోర్ వెల్స్, ఆర్‌ఓ ప్లాంట్ వంటి కనీస వసతులు కూడా లేవని, కేవలం ఓట్ల కోసమే రిబ్బన్ కట్ చేశారని ఆరోపించారు. 2024 మార్చి 11న జగన్ ప్రారంభించిన ఈ ప్లాంట్‌లో ఇప్పటివరకు ఒక్క అరటి గెల కూడా స్టోరేజీ చేయలేదని ఆమె తెలిపారు.

**ప్రభుత్వ నిర్లక్ష్యంపై ప్రశ్నలు**

గత ప్రభుత్వం ఐదేళ్లు నిద్రపోయి, ఎన్నికలకు ముందు మాత్రమే నిద్రలేచిందని షర్మిలా రెడ్డి విమర్శించారు. సిద్ధం సభల పేరుతో తిరుగుతూ రిబ్బన్లు కట్ చేయడం తప్ప రైతులకు జరిగిన మేలు ఏమీ లేదని ఆరోపించారు. బనానా ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా ఎన్ని టన్నులు స్టోరేజీ చేశారో లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. రైతుల కోసం పోరాటం చేస్తుంటే మద్దతు ఇవ్వాల్సింది పోయి, తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం సరికాదని హితవు పలికారు. విజయమ్మ రాసిన లేఖపై వైసీపీ నేతలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని, ఆ లేఖ సుప్రీంకోర్టు తీర్పుతో సమానమని ఆమె వ్యాఖ్యానించారు.

**రైతులకు గిట్టుబాటు ధర**

రాయలసీమలో పండే నాణ్యమైన అరటికి గల్ఫ్ దేశాల్లో డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రస్తుతం యుద్ధం కారణంగా ఎగుమతులు తగ్గి ధర పతనం కావడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని షర్మిలా రెడ్డి తెలిపారు. ఫిబ్రవరి వరకు టన్నుకు 26 వేల రూపాయలు ఉన్న ధర, ఇప్పుడు 4 వేలకు పడిపోవడం దారుణమన్నారు. కోల్డ్ స్టోరేజీలు లేక రైతులు పంటను పొలాల్లోనే వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అరటిని కొనుగోలు చేసి పాఠశాలలకు సరఫరా చేయాలని సూచించారు. ధర స్థిరీకరణ నిధిని పెంచి కూటమి ప్రభుత్వం అరటి రైతులను ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

## లోకేశ్‌కు మంచి పేరు రావడం చూసి జగన్ రగిలిపోతున్నారు: మంత్రి అనగాని

మొదటిపేజీ తరువాయి

మాట తప్పి, మడమ తిప్పిన వ్యక్తి జగన్: మంత్రి గొట్టిపాటి

ఇచ్చిన హామీలపై మాట తప్పి, మడమ తిప్పిన వ్యక్తి జగన్ అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ఇసుక దోపిడీతో నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. ఆస్తులు కొల్లగొట్టడం, వ్యవస్థల నిర్వీర్యం తప్ప ఆయన చేసిందేమీ లేదన్నారు. మద్యనిషేధం హామీతో వచ్చి కల్తీ మద్యంతో రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు. తల్లికి వందనం పథకాన్ని ఒక బిడ్డకే పరిమితం చేసి మోసం చేశారని దుయ్యబట్టారు. తమ ప్రభుత్వం వచ్చాక గుండ్లకమ్మ ప్రాజెక్టును బాగు చేసిందని తెలిపారు.

## సీఆర్డీఏ-2014 తీర్మానం సవరణ.. 28న ఏపీ అసెంబ్లీలో ప్రత్యేక సమావేశం

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: అమరావతికి చట్టబద్ధత కల్పించే విషయంలో కేంద్ర కేబినెట్ తీర్మానానికి రంగం సిద్ధమైంది. ఈ క్రమంలో చట్టపరమైన ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రం ముందు జాగ్రత్తలు తీసుకుంటోంది. సీఆర్డీఏ-2014 తీర్మానాన్ని సవరించాలని ఏపీకి సూచించింది. ఈ సూచన మేరకు ఈ నెల 28న శాసనసభలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు.

అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటిస్తూ తీర్మానం చేయనున్నారు. ఈ తీర్మానాన్ని ఏపీ ప్రభుత్వం కేంద్రానికి పంపనుంది. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే అమరావతిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. 2024 జూన్ 2 నుంచి అమరావతిని రాజధానిగా ప్రకటించాలని గతంలో ఏపీ కోరిన విషయం తెలిసిందే.

### అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పునరావాస కుటుంబాలకు

## రూ.15 లక్షల చెక్కులు

మొదటిపేజీ తరువాయి




బచారం వద్ద ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు పనులు ప్రారంభమైనట్లు అటవీ శాఖ వెల్లడించింది. సుమారు 1,501 హెక్టార్ల అటవీ భూమి పునరుద్ధరిస్తే.. పులులు సహా వన్యప్రాణులు స్వేచ్ఛగా సంచరించే పరిస్థితులు ఏర్పడతాయని అటవీ శాఖ తెలిపింది. విద్య, వైద్యం వంటి సదుపాయాలకు ఇన్నాళ్లు దూరమైన అడవి బిడ్డలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

గిరిజనుల జీవితాల్లో అభివృద్ధి నింపడంతో పాటు.. అటవీ, వన్యప్రాణుల సంరక్షణకు సమాన ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఆధునిక పాఠశాలలు, అంగన్‌వాడీలు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. స్వయం సహాయక సంఘాలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ద్వారా వారి ఆర్థిక స్వావలంబనను బలోపేతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు.

## ఆయిల్ సంక్షోభంలో భారత్ !

మొదటిపేజీ తరువాయి

దేశీయ వస్తువులను వాడేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవాలి. రైతులు పండించే పంటలకు తోడు,దేశానికి అవసరమైన పంటలను పండించేలా రైతులను ప్రోత్సహించాలి. దిగుమతులను తగ్గించు కోవడం లేదా నిలిపి వేయడం అసవరం. మధ్యప్రాచ్య దేశాలలో తరచూ యుద్ధ ఉద్రిక్తతలు నెలకొనడం పరిపాటి. ఈ దేశాల చమురు ఉత్పత్తులపై ఆధారపడ్డ దేశాలు, మరీ ముఖ్యంగా భారత్ యుద్ధ పరిస్థితులు తలెత్తిన ప్రతిసారీ తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొంటుంది. ఇప్పుడూ అదే జరుగుతోంది. అరబ్ దేశాలు, ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు ఉత్పన్నమైన ప్రతిసారీ చమురు ధరలు పెరుగుతాయి. వెనువెంటనే ద్రవ్యోల్బణం ముమ్మరమవుతుంది. భారత ఆర్థిక వ్యవస్థ పురోగతికి విఘాతం వాటిల్లుతుంది. రాజకీయ అంశాలకు తోడుగా సైనిక సమీకరణలు, దౌత్య వ్యవహారాల విభిన్న సవాళ్ళ మధ్య భారత్ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇప్పటి వరకు దౌత్యపరంగా భారత్ తడబాటు లేకుండా నెగ్గుకు వస్తోంది. ఎక్కడ తప్పటడుగు వేసినా భారత ఆర్థిక వ్యవస్థ భారీ మూల్యం చెల్లించు కోవల్సివస్తుంది. గోరుచుట్టుపై రోకటిపోటులా తాజా యుద్ధం కారణంగా చమురు ధరల పెరుగుదల, అలభ్యత వంటి ప్రతికూల పరిస్థితులలో భారత్ దెబ్బతింటోంది.. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఇప్పటికే దాడి చేస్తున్నాయి. ప్రస్తుతం ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా-ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధ పరిణామాలను గమనిస్తుంటే ఇదంతా ప్రపంచ వినాశనానికి దారితీసేలా ఉంది. మధ్యప్రాచ్యంలో యుద్ధ భయాలు చెలరేగిన ప్రతిసారీ చమురు ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రపంచంలో వస్తున్న ఒడిదుడుకుల దృష్ట్యా భారత ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలపై భారత ప్రభుత్వం దృష్టి పెట్టింది. అందులో భాగంగా బొగ్గు ఉత్పత్తిని పెంచింది. 1990వ దశకంలో సరళీకృత ఆర్థిక విధానాలతో పారిశ్రామికాభివృద్ధి ఇతోధికమయిన కారణంగా చమురు, సహజ వాయువు అవసరాలు మున్నెన్నడు లేని విధంగా పెరిగిపోయాయి. వాటి దిగుమతులపై ఆధారపడడమూ అనూహ్యంగా పెరిగిపోయింది. కీలకమైన విద్యుత్ ఉత్పత్తి రంగంలో కాలుష్యకారక వాయు ఉద్గారాలను నియంత్రించేందుకు బొగ్గు వినియోగాన్ని తగ్గిస్తూ క్రమేణా సహజవాయువు వినియోగాన్ని అధికం చేశారు. అయితే విద్యుదుత్పాదనకు వినియోగిస్తున్న సహజవాయువు విదేశాల నుంచి దిగుమతి చేసుకునేదే కావడం గమనార్హం. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి అనేది దిగుమతి చేసుకుంటున్న చమురు ధరలపై ఆధారపడి ఉన్నది. రష్యా నుంచి దిగుమతి చేసుకున్న చమురును స్థానిక విపణిలో విక్రయించకుండా విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. అరేబియా సముద్ర తీరస్థ ఎనిమిది దేశాలు భారత్‌కు చమురు సరఫరా చేస్తున్నాయి. అదే అమెరికా నుంచి దిగుమతి చేసుకోవడానికి ప్రాధాన్యమిస్తే మార్కెట్ ఆధిపత్య ధోరణితో వ్యవహరించే ఆ ఒక్క దేశంపై మాత్రమే ఆధారపడవల్సి ఉంటుంది. అయితే ఇప్పట్లో ఈ యుద్ధం ముగిసినా ముప్పు తప్పేలా లేదు. రేపు మరెలాంటి ముప్పు వస్తుందో చెప్పలేం. అందువల్ల భారత్ స్వయం సమృద్ధి దిశగా అడుగుల వేయాలి. ప్రజలను అందుకు సన్నద్ధం చేయాలి.

## ఆపరేషన్ 'ఊర్జా సురక్షా'..

మొదటిపేజీ తరువాయి

**హర్మూజ్ వద్దకు యుద్ధ నౌకలు..**

సాధారణంగా భారత్ వచ్చే చమురు/గ్యాస్ నౌకలు సౌదీ అరేబియాలోని రాస్ తనురా వంటి పోర్టుల నుంచి ప్రయాణం ప్రారంభిస్తాయి. ఇవి పర్షియన్ గల్ఫ్ మీదుగా హర్మూజ్ జలసంధి వద్దకు చేరుకుంటాయి. నౌక వేగం, ప్రయాణించే మార్గాన్ని బట్టి ఇందుకు గరిష్ఠంగా రెండు రోజుల సమయం పడుతుంది. ప్రస్తుతం ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ జలసంధి వద్దే వందలాది నౌకలు చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. దీంతో వాటిని సురక్షితంగా తీసుకొచ్చేందుకు భారత నౌకాదళం రంగంలోకి దిగింది. ఇరాన్ అధికారుల నుంచి అనుమతులు తీసుకోవడంతో పాటు నౌకలు జలసంధి దాటేవరకు అనుక్షణం వాటికి సహాయసహకారాలు అందిస్తోంది. హర్మూజ్ దాటిన తర్వాత ఈ నౌకలు గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లోకి ప్రవేశించి అక్కడినుంచి అరేబియా సముద్రంలోకి వస్తాయి. దీంతో ఈ రెండు ప్రాంతాల వద్ద భారత నేవీ 5 యుద్ధ నౌకలను మోహరించింది.

ఈ యుద్ధ నౌకల సహకారంతోనే ఇటీవల రెండు గ్యాస్ ట్యాంకర్లు పైన్ గ్యాస్, జగ్ వసంత్ అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించి భారత్ దిశగా పయనిస్తున్నాయి. అంతకుముందు శివాలిక్, నందాదేవి వంటి గ్యాస్ నౌకలు కూడా ఈ ఆపరేషన్‌లో భాగంగానే దేశీయ పోర్టులకు చేరుకోగలిగాయి. ప్రస్తుతం ఇక్కడ భారత్‌కు రావాల్సిన 22 నౌకలు తరలింపునకు సిద్ధంగా ఉన్నాయి. వీటిల్లో 20 వరకు ఎల్పీజీ, ఎల్‌ఎన్‌జీ, క్రూడ్ ఆయిల్ రవాణా చేస్తున్నవే..!

**సేఫ్ రూట్‌ను చెబుతూ..**

సాధారణంగా సముద్రంలో ప్రయాణం హైడ్రోగ్రాఫిక్ చార్ట్‌లు, నావిగేషన్ వ్యవస్థల ఆధారంగా ఉంటుంది. ప్రస్తుతం ఉద్రిక్తతల నేపథ్యంలో హర్మూజ్ జలసంధి సమీపంలో ఇరాన్ సీమైన్స్‌ను అమర్చినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. వీటిల్లో చాలావరకు బయటకు కన్పించవు. వీటి కారణంగా నౌకలకు తీవ్ర ముప్పు పొంచి ఉంటుంది. అందుకే, ఈ సీమైన్స్ తగలకుండా నౌకలను హర్మూజ్‌ను దాటించడం అత్యంత ఆవశ్యకం. దీన్ని గుర్తించిన భారత నేవీ.. మన నౌకల కోసం ప్రత్యేక హైడ్రోగ్రాఫిక్ చార్ట్‌లను రూపొందిస్తోంది. నిఘా నౌకలతో సముద్ర గర్భాన్ని స్కాన్ చేసి నావిగేషన్ రూట్స్‌ను గుర్తిస్తోంది. ఆయా మార్గాలను నౌకలకు ఎప్పటికప్పుడు అందిస్తూ వాటిని హర్మూజ్ నుంచి తీసుకొస్తోంది.

**హర్మూజ్‌లో ఛార్జీలపై గందరగోళం..**

ఇదిలాఉండగా.. హర్మూజ్ జలసంధిని దాటే నౌకలకు ఛార్జీలు విధిస్తామని ఇరాన్ చెప్పినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. అవన్నీ అవాస్తవమని భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం తెలిపింది. అయితే, దీనిపై తాజాగా ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి చేసిన వ్యాఖ్యలు గందరగోళం సృష్టిస్తున్నాయి. హర్మూజ్‌లో నౌకల సురక్షిత ప్రయాణానికి ఫీజులు వసూలు చేస్తామని ఓ మీడియా ఇంటర్వ్యూలో ఆయన చెప్పడం గమనార్హం. మరోవైపు, అమెరికా-ఇజ్రాయెల్ సంబంధిత నౌకలు మినహా మిగిలినవన్నీ హర్మూజ్ మీదుగా ప్రయాణించవచ్చని ఐరాస సమావేశంలో ఇరాన్ ప్రకటన చేసింది.

## ట్యాంకర్లు సకాలంలో రాకపోవడంతోనే నో స్టాక్ బోర్డులు: మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి




హైదరాబాద్: పెట్రోల్, డీజిల్ లభ్యత విషయంలో ప్రజలు అపోహలను నమ్మొద్దని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి (ఖ్రుఎ ఎబఝితీ తీవసఎఎ) అన్నారు. ఆయిల్ కంపెనీలు కూడా సరిపడా నిల్వలు ఉన్నట్లు చెబుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో 2 నెలలకు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని చెప్పారు. అసెంబ్లీలో ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. వదంతుల కారణంగా పెట్రోల్, డీజిల్ ఎక్కువగా కొనుగోలు చేయడం వల్లే బంకుల్లో రద్దీ నెలకొందని తెలిపారు. క్యాన్లు, కంటెయినర్లలో ఇంధనాన్ని తీసుకెళ్లడం చట్టవిరుద్ధమని చెప్పారు. అలా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

"ట్యాంకర్లు సకాలంలో రాకపోవడం వల్లే బంకుల్లో నో స్టాక్ బోర్డులు వెలిశాయి. గృహ అవసరాలకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బంది లేదు. వసతి గృహాలు, ఆసుపత్రులకు గ్యాస్ కొరత లేకుండా మానిటరింగ్ చేస్తున్నాం. హైదరాబాద్‌లో 596 పెట్రోల్ బంకులు పూర్తిగా పనిచేస్తున్నాయి. ఏ బంకునూ మూసివేయడానికి అనుమతించం. కమర్షియల్ సిలిండర్ల విషయంలో కేంద్రంతో మాట్లాడుతున్నాం. చట్టవిరుద్ధంగా నింపిన 2,952 కమర్షియల్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు" అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.

వదంతులను నమ్మొద్దు: సజ్జనార్

హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ కొరత ఉందని సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మవద్దని నగర కలెక్టర్ హరిచందన, సీపీ సజ్జనార్ తెలిపారు. కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియా వార్తలపై నిఘా పెట్టామన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన.

మేకార్తి దినపత్రిక మార్చి 26 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన 'అరైవ్–అలైవ్' రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట మోడ్రన్ బస్ స్టాండ్ వద్ద వాహనదారులకు మరియు ప్రయాణికులకు ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్.ఐ గోపాల్ రెడ్డి, ఎస్.ఐ ఉమేష్ మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రయాణికులను ఉద్దేశించి మాట్లాడుతూ పలు కీలక సూచనలు చేశారు: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఐ.ఎస్.ఐ ముద్ర కలిగిన హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. "వేగం కన్నా ప్రాణం ముఖ్యం" అని గుర్తు చేస్తూ, పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపవద్దని కోరారు. సిగ్నల్ జంపింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరిస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించాలని పిలుపునిచ్చారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే అనర్థాలను ప్రయాణికులకు వివరించారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాద రహిత సిద్దిపేటను సాకారం చేసుకోవచ్చని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## పంచతంత్ర పాఠశాలకు ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రథమ మరియు ద్వితీయ బహుమతి







మేకార్తి దినపత్రిక మార్చి 26 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

గత నెల 15వ తేదీ నిర్వహించిన ఎక్స్ప్లోరా పరీక్షల్లో మూడవ తరగతి కి చెందిన ఎన్ భవ్యాన్స్ జిల్లా మొదటి బహుమతి మరియు ఏడో తరగతి చెందిన పి ప్రణయ్ రెండో బహుమతి బుధవారం రవీంద్రభారతిలో అందుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చే మహా వేదికగా నిలిచిన ఎక్స్ప్లోరా ఒలంపియాడ్ అవార్డుల వేడుక బుధవారం హైదరాబాదులోని రవీంద్ర భారతి లో అత్యంత ఘనంగా జరిగింది. విద్యార్థుల మేధస్సు ను ప్రోత్సహించే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ పరిపాలన సేవాధికారి ప్రజా నాయకుడు ప్రేనాత్మక ప్రసంగకర్త డాక్టర్ జయప్రకాష్ నారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పోటీ పరీక్షలు విద్యార్థుల యొక్క ఆలోచన శక్తిని పెంపొందిస్తాయి జ్ఞానం సాధన తోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు ప్రత్యేక అతిథిగా పాల్గొన్న భారత సైన్యానికి చెందిన లెఫ్టినెంట్ కాల్ డాక్టర్ శ్రీనివాసరావు విద్యార్థుల్లో క్రమశిక్షణ కృషి ఉంటే ఏ లక్ష్యాన్ని అయినా సాధించొచ్చు అన్నారు . కార్యక్రమానికి మాజీ నౌకాదళ అధికారి వెంకటేశ్వరరావు మరియు మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజు సంఘానికి విజేతలకు అవార్డులు అందజేశారు. అందజేసి అభినందించారు కార్యక్రమానికి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులను అభినందించారు.

## సిగ్గు సిగ్గు.....

- మీ నీచ రాజకీయాలు మానుకోండి ఖబడ్దార్!!
- సైదాపూర్ మండల కేంద్రంలో అధికార పార్టీ నీచ రాజకీయం

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్,మంద జయ ప్రకాష్ రెడ్డి మార్చ్ 26.

త్రాగునీరు అందిస్తే ఎందుకు అంత కడుపుమంట!పెదోల్ల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన జేస్సార్ చలి వేంద్రాన్ని తొలగించడం సిగ్గుమాలిన చర్య!!హుస్నాబాద్ నియోజకవర్గంలో గత నాలుగు సంవత్సరాలుగా వేసవి కాలంలో పేదల మరియు బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఉచితంగా జీ= ఫౌండేషన్ ఆధ్వర్యంలో జెఎస్ఆర్ చలివేంద్రాలని ఏర్పాటు చేయడం జరుగుతుంది. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఉచిత మంచినీటి కేంద్రాన్ని సైదాపూర్ మండల కేంద్రంలో కాలిగా ఉన్నటువంటి గ్రామ పంచాయతీ స్థలంలో ఎర్పాటు చేసి ప్రారంభానికి సిద్ధం చేయగా, నిన్న అనగా తేదీ 25 మార్చి 2026 బుధవారం రోజున అధికార పార్టీ నాయకులు గ్రామ పంచాయతీ సిబ్బంది చలివేంద్ర కేంద్రాన్ని తొలగించడం సిగ్గు చేటు,గతంలో ఇటువంటి పనులు చేసిన నాయకులు ఇప్పుడు ఎక్కడ ఉన్నారో అందరికి తెలుసు, అధికార పార్టీ నాయకులకు కూడా రానున్న రోజుల్లో అదేగతి పట్టనుంది.సమాజంలో దాహార్తిని తీర్చడం అనేది ఒక పుణ్యకార్యంగా భావిస్తారు. లాభాపేక్ష లేకుండా నడిచే ఇలాంటి సేవా కేంద్రాలను ప్రోత్సహించాల్సింది పోయి, తొలగించడం అనేది సమాజం వెనక్కి వెళ్తుందనడానికి నిదర్శనం.

# పేదల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం

- గీతా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అల్లుపెరుగని పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తి ధర్మ బిక్షం.
- న్యాలపట్ల రాజుగౌడ్ తెలంగాణ గీతా పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి.

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్,మంద జయ ప్రకాష్ రెడ్డి మార్చ్ 26.



బొమ్మగాని ధర్మ బిక్షం 15వ వర్ధంతి సందర్భంగా గురువారం రోజున సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు గీత సంఘం ఆధ్వర్యంలో అర్పించారు. ఈ సందర్భంగా న్యాలపట్ల రాజుగౌడ్ మాట్లాడుతూ బొమ్మగాని ధర్మ బిక్షం విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో ప్రవేశించాడని పాఠశాల దశలోనే తోటి విద్యార్థులను చైతన్య పరిచి నిజాం నవాబు జన్మదిన వేడుకలను బహిష్కరించిన తీరు అప్పట్లో పెద్ద సంచలనమైంది 1922 ఫిబ్రవరి 15న సూర్యాపేటలో బొమ్మ గాని ముత్తిలింగం గౌడ్ గోపమ్మ దంపతులకు జన్మించిన ధర్మ బిక్షం నల్లగొండ జిల్లాలో తొలి విద్యార్థి నాయకుడిగా గుర్తింపు పొందారు సూర్యాపేటలో ఆర్య సమాజంతో పాటు 1940 లోనే తొలి విద్యార్థి హాస్టల్ ను నిర్వహించడంలో ఆయన ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. ఈ హాస్టల్ ప్రథమ వార్షికోత్సవ సభకు హాజరైన హైదరాబాద్ కొత్వాల్ రాజ్ బహదూర్ వెంకట్రామిరెడ్డి ఆయనను తొలిసారి ధర్మాభిక్షంగా సంబోధించారు, ఒక చేతితో దానమడుగుతూ రెండో చేత్తో ధర్మం చేస్తున్న వ్యక్తి కేవలం బిక్షం కాదు ధర్మ బిక్షం అని పేర్కొనడంతో ఆనాటి నుండి ఆయన పేరు ధర్మభిక్షంగా స్థిరపడిపోయిందన్నారు. నల్లగొండ జిల్లాలో మొదటిసారిగా కార్మిక సంఘాన్ని కమ్యూనిస్టు సెల్ ను స్థాపించిన ఘనత కూడా ఆయనకే దక్కింది 3 సార్లు ఎమ్మెల్యేగా 2 సార్లు ఎంపీగా పనిచేసిన ధర్మ బిక్షం చట్టసభల్లో పీడిత ప్రజల గొంతుక వినిపించారని పేర్కొన్నారు. 1952లో సూర్యాపేట నుంచి 1957 లో నకిరేకల్ నుంచి పిడిఎఫ్ తరపున 1962లో నల్లగొండ నుంచి కమ్యూనిస్టు పార్టీ తరపున శాసనసభలో ప్రతినిధ్యం వహించారు. 1991–1996లో సిపిఐ అభ్యర్థిగా నల్లగొండ నుంచి లోక్ సభ కు ఎన్నికయ్యారు, ప్రజా పోరాటాలకు సూర్యపేటతో పాటు నల్లగొండ జిల్లా ను కేంద్ర బిందువుగా మార్చడంలో ధర్మ బిక్షం సాగించిన కృషి స్ఫూర్తిదాయక మైనది సామాన్య రైతు కూలీలతో పాటు విద్యావంతులు ఉద్యోగులు మహిళలను కూడా పెద్ద సంఖ్యలో ఉద్యమంలోకి ఆకర్షించి, కమ్యూనిస్టు పార్టీని అగ్ర భాగాన నిలబెట్టడంలో చేసిన కృషి మరువలేనిది కల్లుగీత కుటుంబంలో జన్మించిన ధర్మ బిక్షం కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి శ్రమించారు, దున్నేవాడిదే భూమి అన్నట్టుగా గీసే వాడిదే చెట్టు అన్న నినాదం ఇచ్చి వారి హక్కుల కోసం పోరాడారు ఆయన సాగించిన కృషి ఫలితంగానే ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడిపోయిన కార్మికులకు ఎక్స్గ్రేషియా అమలులోకి వచ్చింది, ప్రజా ఉద్యమ క్షేత్రంలో చట్టసభల్లోను పేదల పక్షాన నిలబడి వారి తరపున కలబడిన ధర్మభిక్షం 89 ఏండ్ల వయసులో అనారోగ్య కారణాల వలన హైదరాబాదులో 2011 మార్చి 26న తుది శ్వాస విడిచారని ఆయన ప్రజా పోరాటాలకు అడ్డమని చెప్పి వివాహం కూడా చేసుకోలేదని ప్రజల మనిషిగా సామాన్య జీవితం గడిపిన కామ్రేడ్ ధర్మ బిక్షం అందరికీ ఆదర్శప్రాయుడని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. వర్ధంతి కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, గీత పనివారల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పైడిపల్లి రాజుగౌడ్, బుర్ర చంద్రశేఖర్ గౌడ్, బూడిద సదాశివ, బాకం ఆంజన్న, ఆర్ అశోక్, రామ్మూర్తి, బుల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

# నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు.

- చేర్యాల జేఏసీ అరెస్టులపై ఎమ్మెల్యే పల్లా మండిపాటు.
- జేఏసీ నేతల అరెస్టును తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి.

మేకార్తి దినపత్రిక మార్చి 26సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అయిన గన్ పార్క్ వద్ద, చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న జేఏసీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడంపై జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అమరవీరుల సాక్షిగా జరుగుతున్న ఈ నిర్బంధకాండ ప్రస్తుత ప్రభుత్వ నిరంకుశ వైఖరికి పరాకాష్ట అని,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రజాస్వామ్య పద్ధతిలో తమ నిరసనను వ్యక్తం చేసే హక్కు ప్రజలకు లేదా అని, తెలంగాణ ఆకాంక్షలకు నిలయమైన అమరవీరుల స్మారకం వద్ద తమ ఆవేదనను వెళ్లబోసుకునే ప్రయత్నం చేస్తే, అక్రమ అరెస్టులతో ప్రభుత్వం వారి గొంతు నొక్కాలని చూడటం అత్యంత శోచనీయం. ఎన్నికల ప్రచార సమయంలో పీసీసీ అధ్యక్షుడి హోదాలో, కొమురవెల్లి మల్లన్న సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన హామీని, మరియు ప్రస్తుత మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం చేసిన దీక్షను కూడా ఆయన గుర్తు చేశారు. "కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తాం" అని నాడు మాట ఇచ్చి, నేడు ఆ హామీని గాలికొదిలేయడం చేర్యాల ప్రజలను వంచించడమేనని. చేర్యాల ప్రాంతానికి ఉన్న అన్ని అర్హతలను పరిగణనలోకి తీసుకుని, తక్షణమే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని తాను శాసనసభ వేదికగా నాలుగు పర్యాయాలు విన్నవించినా, ప్రభుత్వం కనికరించకపోవడం దారుణమన్నారు. గన్ పార్క్ వద్ద అరెస్టు చేసిన జేఏసీ నేతలను, విద్యార్థులను మరియు ఉద్యమకారులను ఎటువంటి నిబంధనలు లేకుండా తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



"ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడి చేర్యాల ప్రజల ఆకాంక్షను నెరవేర్చే వరకు ఈ పోరాటం ఆగదని. బాధితుల పక్షాన అసెంబ్లీ లోపల, బయట నా పోరాటం కొనసాగుతుందన్నారు"

# చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని అసెంబ్లీ ముట్టడి.

- అసెంబ్లీ ముట్టడి జయప్రదం.
- జేఏసీ చైర్మన్ వకులాభరణం నరసయ్య పంతులు.

మేకార్తి దినపత్రిక మార్చి 26 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




చేర్యాలను రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి జయప్రదం అయిందని చేర్యాల రెవిన్యూ డివిజన్ అఖిలపక్ష పోరాట సమితి జేఏసీ చైర్మన్ వకులాభరణం నరసయ్య పంతులు అన్నారు. అసెంబ్లీ ముట్టడి సందర్భంగా అసెంబ్లీ వద్ద పోలీసులు జేఏసీ నాయకులను అడ్డుకొని అక్రమంగా అరెస్ట్ చేసి హైదరాబాదులోని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ నర్సయ్య పంతులు మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రి అధికారంలోకి రాకముందు ఎన్నికల బహిరంగ సభలో అధికారంలోకి రాగానే చేర్యాలనే రెవిన్యూ డివిజన్ గా ప్రకటిస్తామని చేర్యాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి హామీలను తుంగలో తొక్కారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లాలోని చేర్యాల నాలుగు మండలాలు, ఒక మున్సిపల్ పట్టణ రెవిన్యూ డివిజన్ సిద్దిపేటలో రెండు, మద్దూరులో రెండు మండలాలు హుస్నాబాద్ లో, జనగామ అసెంబ్లీ, భువనగిరి పార్లమెంటులో, వ్యవసాయ శాఖ గజ్వేల్ కు, చేర్యాల 4 మండలాలను ఇష్టం వచ్చినట్లుగా ఎటుపడితే అటు కలిపి చేర్యాల అస్తిత్వం కోల్పోయే విధంగా చేశారని ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన చేర్యాల ప్రజలు అగమ్య గోచర పరిస్థితిలలో కొట్టుమిట్టడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేర్యాలను వెంటనే రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో బిఆర్ఎస్, బిజెపి, సిపిఎం, టిఎంఆర్పిఎస్, ప్రజా సంఘాల నాలుగు మండలాల నాయకులు, సర్పంచులు, మాజీ ఎంపీపీలు ,జెడ్పిటిసిలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సహకార సంఘాల చైర్మన్లు, జేఏసీ ముఖ్యమైన నాయకత్వం అసెంబ్లీ ముట్టడిలో పాల్గొన్నారు.

# ఎల్పీజీ పేరుతో అదనపు ఛార్జీ వసూలు చేయొద్దు:

## హోటళ్లు, రెస్టారెంట్లకు కేంద్ర ప్రభుత్వం హెచ్చరిక

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.మార్చ్ 26.



హోటళ్లు, రెస్టారెంట్లకు కేంద్ర ప్రభుత్వం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఎల్పీజీ పేరుతో అదనపు చార్జీలు వసూలు చేయకూడదని స్పష్టం చేసింది. గ్యాస్ కొరతను చూపిస్తూ అదనపు సేవల ఛార్జీ వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని కేంద్ర వినియోగదారుల పరిరక్షణ అథారిటీ (సీసీపీఏ) హెచ్చరించింది. దేశవ్యాప్తంగా ఎల్పీజీ గ్యాస్ కొరత పేరుతో కొన్ని హోటళ్లు, రెస్టారెంట్లు అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సీసీపీఏ స్పందించింది.ఎల్పీజీ గ్యాస్ పేరుతో కొన్నిహోటళ్లు, రెస్టారెంట్లు వినియోగదారుల నుంచి అదనంగా ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపింది. హెల్ప్ లైన్ నెంబర్లకు ఫిర్యాదులు వచ్చాయని, మీడియాలో కూడా వార్తలు వచ్చాయని వెల్లడించింది. మెనూలో పేర్కొన్న ధరలను మాత్రమే వసూలు చేయాలని, అదనంగా ఎలాంటి చార్జీలు ఉండకూడదని స్పష్టం చేసింది

# ఇరాన్ పై అమెరికా-ఇజ్రాయిల్ యుద్ధాన్ని మోడీ ఖండించాలి

- మోడీ వైపల్యం వల్లే గ్యాస్ పెట్రోల్ డీజిల్ ఇబ్బందులు
- యుద్ధం వద్దు శాంతి ముద్దు అంటూ సిరిసిల్ల లో సిపిఎం నిరసన
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం డి అబ్బాస్

మేకార్తి దినపత్రిక, మార్చ్ 26 రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధం ఆపాలని, ప్రపంచ శాంతి కోసం భారత ప్రభుత్వం ఇతర దేశాలతో కలిసి కృషి చేయాలని మోడీ వైపల్యం వల్లే గ్యాస్ పెట్రోల్ డీజిల్ కొరత ఏర్పడి భారత ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు యుద్ధం వద్దు శాంతి ముద్దు గ్యాస్ పెట్రోల్ డీజిల్ కొరతను అరికట్టాలని కోరుతూ సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అంతకుముందు నెహ్రూ నగర్ ఆర్ఎంపి భవన్ లో సిపిఎం జిల్లా స్థాయి విస్తృత సమావేశం ఆ పార్టీ కార్యదర్శ వర్గ సభ్యులు తెగమంటి ఎల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు 29న చార్మినార్ వద్ద నుండి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించాలని లౌకిక, ప్రజాస్వామ్య, వామపక్ష రాజకీయ పార్టీలు, సంస్థలు నిర్ణయించాయి. ఈ ర్యాలీ విజయవంతం కోసం హైదరాబాద్ ఉర్దూ ఘర్ లో మంగళవారం ఆల్ పార్టీల సమావేశం మాజీ ఎంపీ అజీజ్ పాష అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి. అబ్బాస్ మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ దేశాలు అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా కనీసం మానవత విలువలు పాటించకుండా దాడి చేయడాన్ని ప్రపంచమంతా ముక్త కంఠంతో ఖండించాలని అన్నారు. ఇరాన్ అంతర్జాతీయ అణు ఒప్పందానికి అనుగుణంగా విద్యుత్ ప్రయోజనాలకే అణు కార్యక్రమం చేపడతామని ప్రకటించిందన్నారు ఇరాన్ అణుబాంబు తయారు చేయడం లేదని అమెరికా ఉగ్రవాద నిరోధక విభాగం ప్రకటించిందని అయినా అణ్వాయుధాలు ఉన్నాయనే నెపంతో దాడి చేయడం దుర్మార్గం అని అన్నారు. ఇరాన్ లో తన కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ప్రతిష్టించి ఇరాన్ చమురు నిల్వలను కొల్లగొట్టాలనే కుట్రతోనే అమెరికా ఇలాంటి దుస్సాహసానికి పాల్పడిందని విమర్శించారు. భారత ప్రభుత్వం మన అలీన విదేశాంగ విధానాన్ని వదిలేసి అమెరికా ఇజ్రాయిల్ వైపు మొగ్గు చూపుతున్నదని, యుద్ధం ఆపడానికి కృషి చేయకుండా అమెరికాకు లొంగుబాటు వైఖరి తీసుకున్నదని దుయ్యబట్టారు. యుద్ధం వల్ల గ్యాస్ సిలిండర్ల ధరలు పెరిగి సాధారణ ప్రజల



పైన వేల కోట్ల రూపాయల భారం పడింది. గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత కారణంగా ప్రజలు క్యూ లైన్లలో నిలబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. హోటల్స్, హాస్టల్స్ మూతపడ్డాయి, వేలాది మంది ఉపాధి కోల్పోయారని అన్నారు. గల్ఫ్ దేశాలలో కోటి మంది భారతీయులు ఉపాధి పొందుతున్నారని యుద్ధం వల్ల వారి ప్రాణాలు, ఉపాధి ప్రమాదంలో పడ్డాయని అన్నారు. అమెరికాకు భయపడి యుద్ధం పట్ల నోరు మెదపకుండా ఉన్న మోడీ యుద్ధం వల్ల దేశం కరోనా నాటి పరిస్థితిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ప్రజలకు పిలుపునివ్వడం సిగ్గుచేటని అన్నారు. ప్రపంచ శాంతి కోసం, యుద్ధాల వలన జరిగే నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరు మోడీ విధానాలను ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ భారత ప్రజలు సాంప్రదాయంగానే శాంతికాముకులని భారత ప్రభుత్వం శాంతి కోసం కృషి చేయడం కోసం ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడానికి ప్రజలు కృషి చేయాలనీ చెప్పారు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారు, యుద్ధ విరమణ జరగాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయాలన్నారు అమెరికా సామ్రాజ్యవాదం భారతదేశానికి తీరని ద్రోహం చేస్తుందని యువతరం దానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి జవ్వాజీ విమల కోడం రమణ మల్లారపు అరుణ్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ గురిజాల శ్రీధర్ అన్నల్దాస్ గణేష్ వివిధ ప్రజాసంఘాల నాయకులు మిట్టపల్లి రాజమల్లు ఎలిగేటి రాజశేఖర్ గీస బిక్షపతి మనోజ్ సురేష్ కమలాకర్ ఆడెపు రజిత దాసరి రూప వడ్ల లక్ష్మి ఎస్ రాములు నర్సింహారెడ్డి సురేష్ రామంచ అశోక్, శ్రీనివాస్

# సమాచార హక్కు చట్టంపై పట్టింపు ఏది?

- మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు...

మేకార్తి దినపత్రిక మార్చి 26 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల తాసిల్దార్ కార్యాలయం లో .సమాచార హక్కు చట్టంపై పట్టింపు ఏది? సమాచారాన్ని అందించే ప్రయత్నం లో అధికారుల నిర్లక్ష్యం! గంభీరావుపేట తహసీల్దార్ కార్యాలయంలో పౌరులకు సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకోవడానికి సంప్రదించాల్సిన సమాచార అధికారులు, సహాయ సమాచార అధికారి, అప్పిలేట్ అధికారి పేర్లు , హోదా , ఫోన్ నంబర్ల ను తెలిపే బోర్డు ఖాళీగా ఉంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల పౌరులకు శాపంగా మారింది. కార్యాలయ ఆవరణలో ఉన్న సమాచార బోర్డుపై అధికారుల పేర్లు, ఫోన్ నంబర్లు లేకపోవడంపై ఆయన తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.



**నిబంధనల ఉల్లంఘన:**

ఈ సందర్భంగా పిట్ల రఘు మాట్లాడుతూ.. "సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి మరియు అప్పీలేట్ అధికారుల పేర్లు, వారి ఫోన్ నంబర్లు ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలి. కానీ గంభీరావుపేట తహశీల్దార్ కార్యాలయంలో ఉన్న బోర్డుపై కేవలం హోదాలు మాత్రమే రాసి, పేర్లు మరియు నంబర్లు ఉండాల్సిన చోట ఖాళీగా వదిలేశారు. ఇది అధికారుల బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట" అని విమర్శించారు.

# సిద్దిపేట సురక్ష నేత్ర

- సిద్దిపేట సురక్ష నేత్ర' రెండో విడత ప్రారంభం.
- కమిషనరేట్ వ్యాప్తంగా 152 సిసి కెమెరాల ఏర్పాటు.


మేకార్తి దినపత్రిక మార్చి 26 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ప్రజల రక్షణ మరియు నేర నియంత్రణే లక్ష్యంగా సిద్దిపేట పోలీసు కమిషనర్ రష్మీ పెరుమాళ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సిద్దిపేట సురక్ష నేత్ర' రెండో విడత కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. కమిషనరేట్ పరిధిలోని 12 పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 152 నూతన సిసి కెమెరాలను ప్రారంభించడం జరిగినది. మొదటి విడతలో 200o కెమెరాలు మార్చి 02 వ తేదీన ప్రారంభించడం జరిగినది. చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన 26 సిసి కెమెరాలను కమిషనర్ ఆఫ్ పోలీస్ రష్మీ పెరుమాళ్ స్వయంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణలో సిసి కెమెరాలు 'మూడో కన్ను'గా పనిచేస్తాయని, నేరస్తులను పట్టుకోవడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలోని చిన్నకోడూరు మండలం చంద్లపూర్ గ్రామంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్ 10 సీసీ కెమెరాలు ప్రారంభించారు, సిరిసినగండ్ల గ్రామంలో 23 సీసీ కెమెరాలను ప్రారంభించిన అదనపు డిసిపి ఏఆర్ సుభాష్ చంద్రబోస్ మిగిలిన 09 పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆయా పోలీసు అధికారులు మిగిలిన కెమెరాలను ఏకకాలంలో ప్రారంభించారు. ఈ సురక్ష నేత్ర ముందడుగు కార్యక్రమం ద్వారా కాలనీలు, ప్రధాన కూడళ్లు మరియు గ్రామాలలో నిరంతర నిఘా కొనసాగుతుంది. సిద్దిపేట ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ పరిసరాల్లో సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని సిపి రష్మీ పెరుమాళ్ కోరారు.



# ఒక గొప్ప తరం వెళ్ళిపోతోంది.

మేకార్తి దినపత్రిక మార్చి 26 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



గొప్పగా బతికిన వారు ఒక్కొక్కరుగా మనకు శాశ్వత వీడ్కోలు పలుకుతూ ఒక గొప్పతరం కనుమరుగవుతోంది. అన్నం తినేముందు ఇతరుల ఆకలిని గుర్తించిన తరం. ఇరుకు ఇళ్లల్లో గొప్ప ప్రేమతో బ్రతికిన తరం. బాధ్యతల్ని ఎరిగిన తరం. 'నేను' అనకుండా 'మనం' అంటూ బతికిన తరం. డిగ్రీలు లేకున్నా, జీవితాన్ని చదివిన తరం. గడియారం లేకున్నా, సమయాన్ని సద్వినియోగం చేసుకున్న తరం. ఇంటర్నెట్ చూడకుండా జ్ఞానాన్ని నింపుకున్న తరం. కాలిక్యులేటర్ లేకున్నా లెక్కలు చేయగలిగిన తరం మొబైల్ ఫోన్ లు లేకున్నా స్నేహ సంభాషణలకు లోటు లేని తరం. టి వి.లు లేకున్నా వినోదంగా కాలం గడిపిన తరం. జి పి యస్ లు లేకున్నా గమ్యం ఖచ్చితంగా చేరగలిగిన తరం. సాంకేతికత లేకున్నా సుఖసంతోషాలతో బతికిన తరం. ఏ సి లు, కూలర్లు లేకున్నా ఆరుబయట హాయిగా నిద్రించిన తరం. మినరల్ వాటర్ కు బదులు చెరువు/బావి నీళ్లు తాగి ఆరోగ్యంగా బతికిన తరం. పిజ్జాలు, బర్గర్లు కాకుండా పీచు మిఠాయిలు, పేలాలు తిని ఆనందంగా బ్రతికిన తరం. రాత్రిళ్ళు ఇంటి అరుగులపై హాయిగా కబుర్లు చెప్పుకుంటూ ఆనందంగా బ్రతికిన తరం. ఆరో ఏడు వచ్చే వరకు పిల్లల బాల్యాన్ని ఆటపాటలతో నింపిన తరం. ఏడు ఆ తర్వాత పైసా ఫీజు లేని సర్కారు బడుల్లో తెలుగు మీడియంలో పిల్లలను చదివించి – అటు తెలుగు లోనూ, ఇటు ఇంగ్లీష్ లోనూ పండితులు అయ్యేలా పిల్లలను తీర్చిదిద్దిన తరం. కిలోమీటర్ల దూరాన్ని సైతం అవలీలగా నడవగలిగిన తరం. క్రమశిక్షణ తప్పిన పిల్లవాడికి స్కూల్ లో టీచర్ నాలుగు దెబ్బలు వడ్డిస్తే – వాడికి మరో పది దెబ్బలు ఇంట్లో వడ్డించిన తరం. వీధి నాటకాలను, తోలు బొమ్మలాటలను, బుర్రకథలను ఆస్వాదించిన తరం. సెన్సార్ అవసరం లేని సందేశాత్మక నలుపు–తెలుపు సినిమాలు చూసిన తరం. ఇంటిముంగిటిని ముగ్గులతో అలంకరించిన తరం. పనిమనుషులతో, యోగాలతో, జిమ్ లతో పని లేకుండా, బండెడు చాకిరీ చేసుకుంటూ, చెమటను చిందించి వందేళ్లు బతికిన తరం. బంధాలకు, బంధుత్వాలకు విలువనిచ్చిన తరం. ఆస్తులకన్నా, ఆప్యాయతలకు, అనుబంధాలకు ప్రాముఖ్యతనిచ్చిన తరం. ఉమ్మడికుటుంబాలుగా ఆనందంగా జీవించిన తరం. భేదాభిప్రాయాలున్నా అందర్నీ కలుపుకుని వెళ్ళగలిగిన తరం. వ్యాపారంలో కల్తీకి చోటివ్వని తరం. ఇతరుల మేలు కోరుకున్న తరం. నీతి నిజాయితీలతో మోసాలు చెయ్యకుండా బతికిన తరం. రాళ్లు తిన్నా అరిగించుకోగలిగిన తరం. కార్పొరేట్ హాస్పిటల్స్ లేకున్నా ఆరోగ్యంగా జీవించిన తరం. హార్ట్ ఎటాక్, క్యాన్సర్ ల గురించి తెలియని తరం. బీపీలు, షుగర్ లను దరిచేరనీయని తరం. లాంతర్లతో జీవితంలో వెలుగులు నింపుకున్న తరం. కష్టాల్ని ధైర్యంగా ఎదుర్కొన్న తరం. ఎంత ఉన్నా ఇంకా ఇంకా కావాలనే దురాశ లేకుండా ఆనందంగా జీవించిన తరం. ఆడంబరాలకు దూరంగా ఉన్న తరం. పోస్ట్ కార్డులపై సంభాషణలు జరిపిన తరం. త్యాగాలతో పిల్లల భవిష్యత్ కు పునాదులు వేసిన తరం. కులమతాలకు అతీతంగా సోదరభావంతో బతికిన తరం. అలాంటి తరంలోని అపురూపమైన గొప్పవ్యక్తులు నేడు ఒక్కొక్కరుగా మనల్ని విడిచి వెళ్లిపోతున్నారు. వారిని కోల్పోతుంటే సర్వం కోల్పోతున్నట్టుగా అనిపిస్తుంది. వెళ్లిపోతున్న ఆ తరం వాళ్ల నుండి ఈ తరం ఏమీ నేర్చుకోకపోతే – భవిష్యత్తు అంధకారమే! అందులో ఎలాంటి అతిశయోక్తి లేదు.

# సలాక్ పూర్ గ్రామంలా ఉచిత కంటి వైద్య శిబిరం




మేకార్తి దినపత్రిక మార్చి 26 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సలాక్ పూర్ గ్రామంలో ఆధ్య కంటి హాస్పటల్ చేర్యాల మరియు సిద్దిపేట కంటి వైద్య నిపుణులు డాక్టర్ మాధవి,డాక్టర్ బాలకిషన్ సహకారంతో గ్రామ సర్పంచ్ గడిపె మౌనిక–అనిల్ కుమార్ మరియు పాలక వర్గం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇట్టి వైద్య శిభిరానికి 33మంది హాజరు కాగా వారికి ఉచితంగా మందులు పంపిణి చేసారు. 16మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించిన డాక్టర్లు ఆపరేషన్ కొరకు 5మందిని హాస్పిటల్ కి తీసుకెళ్లారు ఆపరేషన్ చేసి ఇంటి వద్ద సురక్షితంగా చేర్చుతామని డాక్టర్ తెలిపారు. మిగతా వారికి దశల వారిగా ఆపరేషన్ పూర్తి చేయబడును. ఇట్టి కంటి వైద్య శిభిరానికి సహకరించిన సర్పంచ్ కి,పాలక వర్గ సభ్యులకు మరియు గ్రామ పెద్దలకు,ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రంలో భాళ మేళా.



మేకార్తి దినపత్రిక మార్చి 26 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ధనాంపల్లి గ్రామం అంగన్వాడీ కేంద్రంలో భాళమేళా ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా తల్లిదండ్రులకు, కమ్యూనిటీ వాళ్లకి అంగన్వాడీ లో ఆటపాటలతో కూడిన విద్య ఉంటుందని వివరించడం జరిగింది. ఈ బాలమేళా ప్రోగ్రామ్ కు సర్పంచ్, వార్డ్ మెంబర్స్, తల్లిదండ్రులు, హై స్కూల్ హెచ్ఎం , ప్రైమరీ స్కూల్ హెచ్ఎం , ఐసిడిఎస్ సూపర్వైజర్ పావని రిలయన్స్ ఫౌండేషన్ ఊ క్రై ఆర్గనైజేషన్ నుండి సత్యలక్ష్మి, శిరీష, శ్రీనివాస్ , అంగన్వాడీ టీచర్స్ శోభారాణి, విజయలక్ష్మి ఆయాలు కవిత, నీల హాజరు అయ్యారు.

# సి సి రోడ్ల పనులు ప్రారంభించిన శ్రీనివాస్ రెడ్డి.

మేకార్తి దినపత్రిక మార్చి 26 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



చేగుంట మండలంలోని పులిమామిడి గ్రామంలో 20 లక్షల ఎన్ జి ఆర్ ఈ యస్.నిధుల ద్వారా చేపడుతున్న సీసీ రోడు పనులు గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మరియు వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించిన మన ప్రియతమ నాయకులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. అంతరం గ్రామ సమస్యలను వివరించారు,జిల్లా ఇంచార్జీ మంత్రి గారి తో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేద్దాం హామీ ఇచ్చారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఏ యం సి డైరెక్టర్స్ స్టాలిన్ నర్సింలు, కాశబోయిన శ్రీనివాస్,వడియారం సర్పంచ్ సాయి కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ రాంపూర్ కాశబోయిన భాస్కర్, ఇబ్రహీంపూర్ ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,గ్రామ కాంగ్రెస్ నాయకులు నారాయణ రెడ్డి,కృష్ణ,లడ్డు,గ్రామ వార్డు సభ్యులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# రూ.5 లక్షల్లోనే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం

- కేవలం మూడు నెలల్లోనే పనులన్నీ పూర్తి
- 400 చదరపు ఫీట్లలో జిల్లాలోని ఆయా మండలాల్లో 11 మోడల్ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించిన గృహ నిర్మాణ శాఖ
- ఆధునిక సాంకేతికతో ఫిల్లర్ రూఫింగ్ విధానంలో స్లాబ్ నిర్మాణం
- సొంత ఇంటి కల నిజం చేసుకోవాలనుకునే అర్హులకు సదవకాశం

మేకార్తి దినపత్రిక, మార్చి -26 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి




ఇల్లు లేని వారి సొంత ఇంటి కల నిజం చేయాలని లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం జిల్లాలో విజయవంతంగా అమలవుతుంది. మోడల్ హౌస్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ బాధ్యతలను గృహ నిర్మాణ శాఖకు అప్పగించింది. 400 చదరపు ఫీట్లలో రూపాయలు ఐదు లక్షలతో ఇల్లు పూర్తవుతుందని స్పష్టం చేసింది గృహ నిర్మాణ శాఖ. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతోనే నూతన సాంకేతికత, అద్భుతమైన డిజైన్ లో స్లాబ్ తో ఇందిరమ్మ ఇల్లు పక్కాగా నిర్మించింది.ప్రజా ప్రభుత్వం అర్హులైన వారి సొంతింటి కల నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టింది. నిర్దేశించిన 400 నుంచి 600 చదరపు ఫీట్ల వరకు నిర్మించుకోవచ్చని, వారికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు విడతల్లో నిర్మాణానికి అనుగుణంగా నేరుగా లబ్ధిదారు బ్యాంక్ ఖాతాలో జమ అయ్యేలా ఏర్పాట్లు చేసింది. పేదలకు 400 చదరపు ఫీట్లలో రూపాయలు ఐదు లక్షలు ఇల్లు నిర్మించుకునేలా స్పష్టమైన కార్యాచరణ అవగాహన కల్పించాలని ఉద్దేశంతో గృహ నిర్మాణ శాఖ మోడల్ నిర్మాణాలను జిల్లాలో చేపట్టింది.

**జిల్లాలో 11 నిర్మాణాలు పూర్తి..**

గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆయా మండలాల్లో మొత్తం 11 మోడల్ ఇందిరమ్మ మోడల్ ఇండ్లను 400 చదరపు ఫీట్లలో ఒక ప్రణాళిక ప్రకారం కేవలం మూడు నెలల కాలంలోనే రూ. ఐదు లక్షలతో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొచ్చారు.

**ఇబ్బందులు దూరం చేసేందుకు కమిటీల సేవలు**

గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో మోడల్ హౌస్ లను నూతన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించారు. ప్రతి మోడల్ హౌస్ లో ఒక హాల్, బెడ్ రూమ్ దానికి అటాచ్డ్ బాత్రూం, అలాగే కిచెన్ సదుపాయాలతో ఇంటిని పూర్తి చేశారు. గోడల నిర్మాణానికి సిమెంటు ఇటుకలు వినియోగించారు. కిటికీలు, దర్వాజలు చెదలు పట్టకుండా చాలా కాలం మన్నికగా ఉండేలా సిమెంటు ఫ్రేములు వినియోగించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు సహాయం అందించేందుకు ఇందిరమ్మ కమిటీలు, హౌసింగ్, ఇతర శాఖల అధికారులు అందుబాటులో ఉన్నారు. ఇంటి నిర్మాణ సామగ్రి, ఇతర ఇబ్బందులను దూరం చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

**ఎండాకాలం చల్లగా.. చలికాలం వెచ్చగా ..**

ఇందిరమ్మ మోడల్ హౌస్ లు ఎండాకాలంలో చల్లగాను.. చలికాలంలో వెచ్చగా ఉండేలా సాంకేతికతను ఉపయోగించారు. స్లాబు నిర్మాణంలో ఫిల్లర్ రూఫింగ్ విధానాన్ని వినియోగించారు. ఇందులో సాధారణ ఇళ్లతో పోలిస్తే స్లాబ్ నిర్మాణంలో 40 శాతం ఖర్చు ఆదా అవుతుంది. కాంక్రీట్, ఐరన్ తక్కువగా ఉపయోగిస్తారు. స్లాబ్ చూడడానికి కూడా ఎంతో అందంగా కనిపిస్తుంది.

**దీర్ఘకాలం పాటు మన్నికగా ఉండేలా..**

గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో రూ. 5 లక్షలలోనే ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేశారు. నాణ్యతలో కూడా ఇలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా పూర్తి చేశారు. దీర్ఘకాలం పాటు నిలిచి ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఆర్థిక సహాయం లోనే ఇంటి నిర్మాణాన్ని చేశారు.

**ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ..**

జిల్లాలోని అర్హులైన వారు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం ఐదు లక్షల తోనే పూర్తిచేసేలా ప్రతి మండల కేంద్రం అలాగే మున్సిపాలిటీలో హౌసింగ్ అధికారులు పూర్తిస్థాయి సహకారం అందిస్తారు. అర్హులైన వారందరూ వారి సలహాలు, సూచనలు పాటిస్తూ ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా తమ సొంత ఇంటి కలను నెరవేర్చుకునే అవకాశం ఉంది.

# నీరు లేకుంటే భవిష్యత్ లేదు... భూగర్భ జలాలను కాపాడాలి

- ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా మణుగూరులో అవగాహన సదస్సు

మేకార్తి దినపత్రిక

మణుగూరు :ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా భూగర్భ జలాల వినియోగం, సంరక్షణపై విద్యార్థులు మరియు రైతుల్లో అవగాహన కల్పించేందుకు మణుగూరులోని ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాలలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. సంచాలకులు భూగర్భ జల శాఖ హైదరాబాద్ సూచనల మేరకు జిల్లా భూగర్భ జల శాఖ భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) ఎన్జీవో సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది.సభకు అధ్యక్షత వహించిన జిల్లా భూగర్భ జల శాఖ అధికారి రమేష్ మాట్లాడుతూ..నీరు మరియు మహిళల మధ్య ఉన్న సంబంధాన్ని వివరించారు. నీటి వినియోగం,పొదుపులో మహిళల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ఎక్కడ నీరు సమృద్ధిగా ఉంటుందో అక్కడ లింగ వివక్షత తగ్గుతుందని పేర్కొన్నారు. వాతావరణ మార్పులు, భూతాపం కారణంగా వర్షపాతం తీవ్రత




పెరుగుతోందని, ఆ వర్షపు నీటిని సంరక్షణ పద్ధతుల ద్వారా భూగర్భంలోకి ఇంకింప చేయాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా సంక్షేమ అధికారిని, మండల ప్రత్యేక అధికారి స్వర్ణలత లెనినా మాట్లాడుతూ..ఈ ఏడాది ప్రపంచ జల దినోత్సవం "నీరు మరియు లింగ సమానత్వం" అనే నినాదంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు, బాలికలు నీటి సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛమైన నీటిని వినియోగించాలన్నారు. నీటిని వృథా చేయకుండా ఇంకుడు గుంతలు, రీఛార్జ్ పద్ధతుల ద్వారా భూగర్భ జలాలను పెంచాలని విద్యార్థులకు వివరించారు.వ్యవసాయ సహాయక అధికారి తాతారావు మాట్లాడుతూ,సహజ వనరుల్లో అత్యంత ముఖ్యమైనది నీరేనని, జీవకోటికి అది ప్రాణాధారం అని తెలిపారు. భూమిపై ఉన్న జల వనరుల్లో 97 శాతం సముద్రజలం కాగా, కేవలం 2.8 శాతం మాత్రమే తాగునీరు లభిస్తుందని చెప్పారు. అందులో కూడా స్వల్ప భాగమే మన వినియోగానికి అందుబాటులో ఉందని తెలిపారు. కాబట్టి నీటిని పొదుపుగా ఉపయోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ మాట్లాడుతూ, రీఛార్జ్ గుంతలు, కందకాలు, సాగు గుంతలు నిర్మించడం ద్వారా వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకింప చేయవచ్చని తెలిపారు. అలాగే వ్యవసాయ భూముల్లో వాలుకు అడ్డంగా దున్నడం వల్ల వర్షపు నీరు వృథా కాకుండా నేలలోకి చేరుతుందని సూచించారు.ఈ సందర్భంగా మండలంలోని తక్కువ నీటితో బిందు సేద్యం పద్ధతిని అనుసరిస్తూ విజయవంతంగా సాగు చేస్తున్న రైతులు కే. కమలమ్మ (ముద్దులగూడెం), కే. రాజమ్మ (గట్టు మల్లారం), కే. లక్ష్మి (కూనవరం)లను సన్మానించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనినా, భూగర్భ జల శాఖ అధికారి రమేష్, మండల తహసీల్దార్ నరేష్, జిల్లా వ్యవసాయ అధికారి తాతారావు,మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, వ్యవసాయ అధికారి రాహుల్ రెడ్డి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ నాగబాబు, మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు,మెడికల్ సూపరింటెంట్ గౌరీ ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ కే. మహాలక్ష్మి,ఎయిడ్ ఎన్జీవో కోఆర్డినేటర్ రాజేష్, సోషల్ వర్కర్లు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు స్పష్టం చేస్తూ,ఇంటి నుండి గ్రామం వరకు అవగాహన పెంచాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించిన

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

మేకార్తి దినపత్రిక

పెబ్బేరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని బుధవారం రోజు కలెక్టరు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగది,ఆహార పదార్థాల నిల్వ గదిని పరిశీలించి,స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు.మెస్ కమిటీ విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, పాఠశాలకు సరుకులు వచ్చిన ప్రతిసారీ రిజిస్టర్లలో మెస్ కమిటీ విద్యార్థులు సంతకం చేయాలని సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని సిబ్బందికి ఆదేశించారు.అలాగే ఆహార పదార్థాల గడువు తేదీలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు.అనంతరం ఎస్ఎస్సీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి, బాగా సిద్ధమై పరీక్షలను మంచిగా రాయాలని ప్రోత్సహించారు.మంచి మార్కులు సాధించి పాఠశాలకు,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.పీఎం శ్రీ పథకం కింద పాఠశాలలో చేపట్టిన పనులపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, పాఠశాలకు అవసరమైన అంశాలపై వెంటనే ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు.

**అంగన్వాడీ భవనాల పరిశీలన**

పెబ్బేరు మండల కేంద్రంలోని హరిజనవాడ,చెలిమిల్లలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఏబీడీ లిక్కర్ సంస్థ ఆధ్వర్యంలో పునరుద్ధరించిన అంగన్‌వాడీ భవనాలను సందర్శించారు.శ్రీరంగాపురం, పెబ్బేరు మండలాల పరిధిలో 10 అంగన్వాడి



సెంటర్లను రూ. 35 లక్షల వ్యయంతో వీరు సీ ఎస్ ఆర్ కింద పునరుద్ధరణ పనులు చేపడుతున్నారు.ఈ భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.అలాగే పోషకాహార లోపంతో ఉన్న పిల్లలు ఎవరూ లేకుండా చూడాలని, అవసరమైన పిల్లలనుకు పంపించి సాధారణ స్థితికి తీసుకురావాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు.

**ఖేలో ఇండియా క్రీడ మైదానాన్ని పరిశీలించిన కలెక్టర్**

పెబ్బేరు ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఖేలో ఇండియా ఫుట్‌బాల్ మైదానాన్ని కలెక్టర్ పరిశీలించారు. మైదానంలో కలెక్టర్ రూ. 10 లక్షల తన సొంత నిధులతో కొత్తగా ఏర్పాటు చేయించిన హైమాస్ట్ లైట్లను తనిఖీ చేశారు. త్వరలోనే వీటి ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని క్రీడాధికారికి ఆదేశించారు.జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి,డివైఎస్ఓ సుధీర్ రెడ్డి,పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్,జి సి డి ఓ శుభ లక్ష్మి,పెబ్బేరు తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డి,ఏ బీ డి సంస్థ సిబ్బంది,ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# శ్రీ రామాలయ భజన మందిరం రాజగోపుర, ప్రాకార గోపురాల కలశ ప్రతిష్ట పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



మేకార్తి దినపత్రిక

పాల్వంచ మార్కెట్ లోని శ్రీ రామాలయ భజన మందిరం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో రాజగోపుర, ప్రాకారగోపురాల కలశ ప్రతిష్ట పూజలను ఘనంగా నిర్వహించారు. బుధవారం దేవాలయంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీ కుమారి ఆధ్వర్యంలో అర్చకులు ప్రతిష్టా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు కొత్వాలను సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో దేవాలయ ఇ. ఓ.ఎన్,రజనీ కుమారి సిబ్బంది, పూజారి కందాల ఆనంద కుమార్ ఆచార్యులు, ధనలక్ష్మి రాము, కాంట్రాక్టర్ లక్ష్మిపతి కిషోర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల మండల పరిధిలోని రాజిపేట వాసి మృతి

- అజార్ హాస్పిటల్ ఎదుట ధర్నాకు దిగిన కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు

మేకార్తి దినపత్రిక



పరకాల మండల పరిధిలోని రాజిపేట గ్రామ నివాసి అయిన తోట రవి అనారోగ్య కారణంగా వారి కుటుంబ సభ్యులు అజరా ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని ట్రీట్మెంట్ చేస్తామని చెప్పి, నెల పది రోజుల తర్వాత తోట రవి చనిపోయాడని చెప్పి, డబ్బులు వసూలు చేసుకుని, ఇంకా మిగతా డబ్బులు కట్టాలని చూపించకుండా ఆలస్యం చేస్తున్నారు.మా డాడీ ని మాకు అప్పగించాలని హాస్పిటల్ ఎదుట కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. ఈ సంఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. మాకు న్యాయం చేయాలని హాస్పిటల్ యాజమాన్యం రావాలని పోలీసుల తో మాట్లాడి తెలియజేయడం జరిగింది. కుటుంబ సభ్యులు, రాజిపేట గ్రామ కౌన్సిలర్, గ్రామ ప్రజలు పెద్ద మొత్తంలో ఆజరా హాస్పిటల్ కి చేరుకుని ఆందోళన చెప్పడం జరిగింది. పోలీస్ అధికారులు తోట రవి కొడుకు అయిన తోట రంజిత్ కి నచ్చ జెప్పే ప్రయత్నాలు మొదలయ్యాయి. చివరకు పోలీసు అధికారుల ఆధ్వర్యంలో చనిపోయిన తోట రవి తరపున వచ్చిన పెద్ద మనుషులు నలుగురు సభ్యులను తీసుకుని అజరా హాస్పిటల్ యజమాన్యం మధ్య చర్చలు మొదలయ్యాయి. తుది నిర్ణయం చేయాల్సి ఉంది.

# కావడిగుండ్ల సర్పంచ్‌పై ఆంధ్రా గిరిజనేతరుడు దాడి!

- రెవెన్యూ అధికారుల విచారణలో గందరగోళం
- సర్పంచ్‌తో పాటు గ్రామస్తులకు గాయాలు!
- కులం పేరుతో దూషణ?
- అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు!






మేకార్తి దినపత్రిక

మండలంలోని కావడిగుండ్ల గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం ఉదయం ఉద్రిక్తత చోటుచేసుకుంది. గ్రామ సమస్యలపై రెవెన్యూ అధికారులు నిర్వహిస్తున్న విచారణలో జోక్యం చేసుకున్న పొరుగు రాష్ట్రానికి చెందిన గిరిజనేతర వ్యక్తులు, స్థానిక సర్పంచ్ బాడిశ లక్ష్మణరావు, గ్రామస్తులపై విచక్షణారహితంగా దాడికి దిగటమే కాకుండా కులం పేరుతో దూషించారని సమాచారం. వివరాల్లోకి వెళ్తే కావడిగుండ్ల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం ఉదయం 11:30 గంటలకు రెవెన్యూ అధికారులు మరియు గ్రామ కార్యదర్శి ఒక పిర్యాదుకు సంబంధించి విచారణ చేపడుతున్నారు. ఈ సమయంలో సర్పంచ్ బాడిశ లక్ష్మణరావు, గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ వాసం బుచ్చిరాజు, కణితి జగ్గయ్య తదితరులు అధికారులకు సహకరిస్తున్నారు. అయితే, ఈ విచారణతో ఎటువంటి సంబంధం లేని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బుట్టాయిగూడెంకు చెందిన గుబ్బల సత్యంబాబు అనే గిరిజనేతర వ్యక్తి మధ్యలోకి వచ్చి అధికారులను, సర్పంచ్‌ను అడ్డుకున్నాడని, కులం పేరుతో దూషించారని ఆరోపిస్తున్నారు. స్థానికేతరుడివైన నీకు ఇక్కడ ఏం పని? అని సర్పంచ్ ప్రశ్నించగా, గుబ్బల సత్యంబాబు ఆగ్రహంతో ఊగిపోయాడు. అధికారుల ముందే సర్పంచ్‌ను కుర్చీతో కొట్టి క్రింద పడేశాడు. అంతే కాకుండా గ్రామ పెద్ద కణితి జగ్గయ్యను చెప్పుతో కొట్టి అవమానించాడు. ఆంధ్ర గిరిజనేతరుడు గుబ్బల సత్యంబాబుకు మద్దతుగా కావడి గుండ్ల గిరిజనేతరుడు తుమ్మూరి ప్రసాద్, జాడి బాబురావు, బషీర్ మరియు కావడి గుండ్ల గ్రామానికి చెందిన కుంజా బుచ్చిరాజు, గోవింద్‌లు కలిసి గ్రామస్తులపై దాడి చేశారు. ఈ క్రమంలో పంచాయతీ కార్మికుడు మడకం రాజుల తలపై కర్రతో కొట్టడంతో తీవ్ర రక్తస్రావమైంది. ఏజెన్సీ చట్టాలను 1/70 ఉల్లంఘిస్తూ, ఇతర రాష్ట్రాల గిరిజనేతర వ్యక్తులు వచ్చి స్థానిక గిరిజన ప్రతినిధులపై దాడి చేయడంపై గ్రామంలో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. బాధితులు వెంటనే అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్ఐకి రాతపూర్వక ఫిర్యాదు అందజేశారు. దాడికి పాల్పడి కులం పేరుతో దూషించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# ఆదివాసీల ఆత్మగౌరవ పోరాటానికి విజయం

- 10వ రోజున విరమించిన నిరాహార దీక్ష

మేకార్తి దినపత్రిక

అశ్వారావుపేట, : మా భూమి మాకే మా హక్కు మాకే అంటూ దశాబ్దాలుగా సాగుతున్న పోరాటం, పది రోజులుగా సాగిన మొక్కవోని దీక్ష ఎట్టకేలకు ఫలించింది. తమ భూములపై హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం రామన్నగూడెం ఆదివాసీలు చేసిన అలుపెరగని పోరాటం జిల్లా యంత్రాంగాన్ని కదిలించింది. జాయింట్ కలెక్టర్ సానుకూల హామీతో ఆదివాసీలు తమ నిరవధిక నిరాహార దీక్షను బుధవారం విరమించారు. రామన్నగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీలు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ఎదుట గత తొమ్మిది రోజులుగా నిరసన జ్వాలలు ఎగిసిపడ్డాయి. ఎముకలు కొరికే చలిని, పోలీసుల లాఠీ దెబ్బలను, అక్రమ కేసులను సైతం లెక్కచేయకుండా, మడమ తిప్పని పట్టుదలతో వారు సాగించిన దీక్షా దక్షత జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశమైంది. బుధవారం ఉదయం జాయింట్ కలెక్టర్ నిరసనకారులతో ప్రత్యేకంగా సమావేశమై, వారి డిమాండ్లన్నింటినీ పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఏప్రిల్ 1 నుండి క్షేత్రస్థాయిలో సర్వే ఆదివాసీల డిమాండ్ల మేరకు జె.సి. కీలక నిర్ణయాలను ప్రకటించారు. ఇప్పటికే పట్టా కలిగి ఉండి, క్షేత్రస్థాయిలో భూమి చూపించని వారికి ఆ భూమిని గుర్తించి అప్పగిస్తారు.



భూమి ఉండి పట్టాలు లేని వారందరికీ కొత్త పట్టాలు మంజూరు చేస్తారు. ఇప్పటికే తాత ముత్తాతల కాలం నుండి సాగులో ఉండి రికార్డులు లేని వారికి, ఏజెన్సీ చట్టాల (1/70) ప్రకారం హక్కులు కల్పిస్తారు. సర్వే నెంబర్లలో బై నెంబర్లు ఉన్నా, లేకపోయినా క్షుణ్ణంగా పరిశీలించి భూమిని చూపిస్తారు. ఈ ప్రక్రియ అంతా ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రారంభమవుతుందని, గ్రామసభ నిర్ణయం మేరకే, ప్రజల సమక్షంలోనే సర్వే నిర్వహిస్తామని జె.సి. హామీ ఇచ్చారు. ఇందుకోసం 10 మంది సర్వేయర్లతో ప్రత్యేక బృందాన్ని సిద్ధం చేశారు. ఇది ఆదివాసీల ఐకమత్య విజయం ?దశాబ్దాలుగా ఫారెస్ట్ అధికారుల వేధింపులు, రికార్డుల గందరగోళం మధ్య నలిగిపోయిన రామన్నగూడెం ప్రజలు, ఈ విజయాన్ని తమ ఐకమత్యానికి నిదర్శనంగా భావిస్తున్నారు. మేము కోరుకున్నది మా భూమిపై మాకున్న చట్టబద్ధమైన హక్కు మాత్రమే. మా పట్టుదలే మమ్మల్ని గెలిపించిందని, ఆదివాసీ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 1 నుండి జరగబోయే సర్వేలో అధికారులు ఇచ్చిన మాట నిలబెట్టుకుని, తమ కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపాలని గిరిజనులు కోరుతున్నారు.

# గ్యాస్ కోసం తప్పని తిప్పలు

- గంటల తరబడి క్యూ లైన్ లో ఎదురుచూపులు.

మేకార్తి దినపత్రిక

మణుగూరు,: బువ్వలేదు బుక్కి లేదు వంట వండేందుకు గ్యాస్ లేదు.. ప్రస్తుతం ఇది మణుగూరు మండలంలో నెలకొన్న దుస్థితి. మండలంలో వంట గ్యాస్ కోసం గ్యాస్ ఏజెన్సీల ఎదుట తెల్లవారు జాము నుండే ప్రజలు భారీగా పడిగాపులు కాస్తున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు గ్యాస్ కోసం ఆన్ లైన్ చేసుకునేందుకు ఎండను సైతం లెక్కచేయకుండా క్యూలైన్లో నిలబడుతున్నారు. ఇళ్లలో వంట చేసుకునేందుకే గ్యాస్ లేదు మొర్రో అంటే ఇక హోటళ్లు, రెస్టారెంట్ ల పరిస్థితి మరింత దారుణంగా తయారయింది. ఇదే అదునుగా భావించిన కొంతమంది డీలర్లు గ్యాస్ ను పక్కదారి పట్టిస్తున్నారు. అవసరాన్ని ఆసరాగా చేసుకుని సామాన్యుడి నడ్డి విరుస్తున్నారు. దీంతో సామాన్యుడికి వంటగ్యాస్ కష్టాలు తప్పడం లేదు. ఆఖరికి కట్టెల పొయ్యిపై వంటలు చేసుకునే దుస్థితి ఏర్పడింది. ఒకవేళ గ్యాస్ బుక్ చేసుకున్న సరే అది ఎప్పటికీ వస్తుందో అర్థం కాని పరిస్థితులలో ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు. ఒకపక్క అసలు



గ్యాస్ కొరత లేదని చెబుతున్నా... సామాన్యుడికి గ్యాస్ మాత్రం అందని ద్రాక్షగా తయారైంది. డీలర్లకు వంట గ్యాస్ ఒక వరంలా తయారయ్యింది. అవసరం కోసం సామాన్యుడు ఏదైనా చేస్తాడనే ధీమాతో కొందరు డీలర్లు ఏకంగా ఒక్క సిలిండర్ ను 2600 రూపాయలకు విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు మాత్రం ఇటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. దీంతో డీలర్లు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులకు దృష్టి సారించి ఎస్ ఏజెన్సీలపై తనిఖీలు నిర్వహించాలని, సామాన్యులకు గ్యాస్ అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రామనవమి,పట్టాభిషేకం ఉత్సవాలకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు : ఎస్పీ రోహిత్ రాజు

మేకార్తి దినపత్రిక

ఈ నెల 27వ తారీకున భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం,మిథిలా స్టేడియంలో జరగనున్న రామనవమి మరియు మరుసటి రోజు 28న జరగనున్న పట్టాభిషేకం ఉత్సవాలకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ రోజు భద్రాచలంలోని ఏఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పోలీస్



అధికారులు,సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు.సెక్టార్ల వారీగా ఇన్చార్జ్ అధికారులు తమ క్రింది స్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ విషయంలో పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లాలని తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసారు.సుమారుగా 2000 మంది పోలీసులతో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలియజేసారు.భక్తుల కొరకు పార్కింగ్ స్థలాలు,లడ్డూ కౌంటర్లు,సెక్టార్ల వివరాలను తెలియజేస్తూ జిల్లా పోలీసుల తరపున ప్రత్యేకంగా ఒక కోడ్ ను, అదేవిదంగా ఆన్లైన్ లింకు ( https://ramanavami.4sightai.com/ ) ను రూపొందించడం జరిగిందని తెలిపారు.కావున భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని విజ్ఞప్తి చేశారు.

# అమ్రాబాద్ మండల కేంద్రానికి 100 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలి

- శ్రీశైలం హైవేపై నిత్య ప్రమాదాలు నివారించాలన్నదే ప్రధాన లక్ష్యం

మేకార్తి దినపత్రిక



ఆధార్ కార్డు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం నల్లమల అడవుల్లో జీవిస్తున్నటువంటి ఆదివాసులు పూర్తిగా జీవనం కొనసాగిస్తున్నారని అసెంబ్లీ సమావేశంలో అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రస్తావించారు. వారికి ప్రభుత్వం మంజూరు చేసినటువంటి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడం సాధ్యం కాదని కావున ప్రభుత్వమే ఒక ప్రత్యేక ఏజెన్సీ ద్వారా వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రధానంగా విద్య విధానం పరిశోధన సెకండ్ గ్రేడ్ వైద్య విధానంలోకి బిల్లును ప్రవేశపెట్టినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ అమ్రాబాద్ మండల కేంద్రం విస్తీర్ణంలో చాలా పెద్దదని, అక్కడ నివసించేటటువంటి ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలు పొందలేరని ప్రస్తుతం ఉన్న వైద్య కేంద్రాన్ని 100 పడకల ఆసుపత్రిగా రూపొందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలో ప్రధానంగా ఐసియు సిటీ స్కానింగ్ పరికరాలతో పాటు కావలసినటువంటి మౌలిక వసతులు సమకూర్చాలని ఆయన కోరారు. నియోజకవర్గంలో హైదరాబాద్ శ్రీశైలం నేషనల్ హైవే మార్గం గుండా రోజుకు ఒకటో రెండో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ప్రమాదాలకు గురైన వారిని సమయానికి ప్రాథమిక వైద్య సేవలు అందించే విధంగా ట్రామా కేర్ సెంటర్ ను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# గురుకుల సెట్ లో ప్రతిభ కనబరిచిన నడింపల్లి విద్యార్థులు

- ఆనందం వ్యక్తం చేసిన ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు

మేకార్తి దినపత్రిక




నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో గురుకుల సెట్ లో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. అందులో భాగంగానే అచ్చంపేట మండలం నడింపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షలు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రధానోపాధ్యాయులు సామ్యా నాయక్ తెలిపారు. ఐదవ తరగతి ప్రవేశాల కోసం రాసిన ఈ పరీక్షలో గోపిక, నేహా, తేజస్వి, జశ్వంత్ నలుగురు విద్యార్థులు వివిధ గురుకులాలకు ఎంపికయ్యారు. గురుకులాలకు ఎంపికైనందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సామ్యా నాయక్, గోవర్ధన్, వెంకట్ రమణ, రాఘవేందర్, వెంకటేష్ తదితరులు విద్యార్థులను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సమ్య నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తాము అనుకున్నా గమ్యాలకు చేరాలని ఆయన సూచించారు.
పాల్గొన్నారు.

# ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మేకార్తి దినపత్రిక, మార్చ్ 26 రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి


VEMULA SRINIVASULU, LLM., MBA., O.S.D. TO CHIEF MINISTER GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad.

CHIEF MINISTER'S OFFICE

Lr.No.3506/CMRF-LOC/2026, Dated:24-03-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R).

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R) towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI, Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:23-03-2026

The Hon'ble Chief Minister desires that the treatment of Koyal Kar Kishan, S/O Maisa Rajaiah, H.NO.2-30, RUDRAVARAM (V), RAJANNA SIRCILLA to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,50,000 (Rupees Two Lakh Fifty Thousand Only) to undergo stabilisation.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment and thereafter furnish the bills for reimbursement of actual expenditure or above assured amount, whichever is less.

With best wishes.

Yours sincerely,

( Vemula Srinivasulu )

Copy to:
SRI SRINIVAS AADI
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP
Copy to:
Koyal Kar Kishan,
S/O Maisa Rajaiah,
H.NO.2-30, RUDRAVARAM (V), RAJANNA SIRCILLA

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

Scanned with OKEN Scanner

వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన కోయల్కర్ కిషన్ తీవ్ర అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు.. నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 2 లక్షల 50 వేల రూపాయల విలువ గల ఎల్ఓసి ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు.

ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com